పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 100 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 12-7-2026 పేజీలు 12 వెల 5/-

## పారే నీటిని ఎత్తిపోయగలిగితే..

# బ్యారేజీలెందుకు?

### మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు మూసి, నీటిని నిల్వ చేస్తేనే ఎత్తిపోతలు సాధ్యం

**అలా నిల్వ చేస్తే బ్యారేజీలు తెగిపోయే ముప్పు ఉందని ఎన్డీఎ?సఏ తేల్చింది**

**అయినా నీటిని ఎత్తిపోయట్లేదంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల కిలాడీ కమిటీ రాద్ధాంతం**

**బ్యారేజీలు కొట్టుకుపోయేలా చేయాలనే కుయత్నం.. ఆ గజదొంగల గుంపులో ఈటల చేరారు**

**బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాకే ఎత్తిపోతలు చేపడతాం: సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జూలై 11 మీడియా టుడే**

ప్రాణహితలో నీరు పారుతున్నా ఎత్తిపోయడం లేదంటూ రాద్ధాంతం చేస్తున్నారని.. పారే నీటిని ఎత్తిపోయగలిగితే బ్యారేజీలు ఎందుకు కట్టారని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసి, నీళ్లు నిల్వ చేస్తే తప్ప నీటిని ఎత్తిపోయలేమని.. అలా నీళ్లు నిల్వ చేస్తే బ్యారేజీలు తెగిపోయే ముప్పు ఉందని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల కిలాడీ కమిటీ ప్రజలను వంచించి.. బ్యారేజీలు కొట్టుకుపోయేలా చేయాలనే కుయత్నం చేస్తోందని ఆక్షేపించారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఆ గజదొంగల గుంపులో చేరారని మండిపడ్డారు. బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టామని, ఆ పనులు పూర్తయ్యాకే ఎత్తిపోతలు చేపడతామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం (బోధి)లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. "ప్రాణహితలో నీళ్లు పారినంత మాత్రాన ఎత్తిపోయలేం. పంపుల హెడ్ తగిలే దాకా నీటిని నిల్వ చేయాలి. అంటే మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసి, నీళ్లు నిల్వ చేస్తే తప్ప నీటిని ఎత్తిపోయలేం. ఉదాహరణకు మేడిగడ్డ బ్యారేజీ 89 మీటర్ల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి నీటిని అన్నారం బ్యారేజీకి ఎత్తిపోసేందుకు కన్నెపల్లి వద్ద పంపుహౌస్ నిర్మించారు. ఈ పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలంటే.. మేడిగడ్డలో 93.5 మీటర్ల మేర నీటి నిల్వ ఉండాలి. అంటే కనీసం ఐదారు టీఎంసీల నీటిని నిల్వ చేస్తేనే ఎత్తిపోయడం సాధ్యం. పైన ఉన్న అన్నారం, సుందిళ్ల దగ్గరా ఇదే పరిస్థితి. వరుసగా ఒకదాని నుంచి మరో దానికి నీటిని ఎత్తిపోస్తే తప్ప ఎల్లంపల్లికి చేరవు. కానీ మూడు బ్యారేజీలు కూడా నీటి నిల్వకు పనికిరావని, నిల్వ చేస్తే ముప్పు



తప్పదని ఎన్డీఎస్ఏ పదిసార్లు చెప్పింది. అంతేకాదు బ్యారేజీల గేట్లు మూ యకుండా పంప్‌చేస్తే.. ఆ నీరు ఎల్లంపల్లికి వెళ్లదు. తిరిగి వెనక్కే వస్తుంది" అని రేవంత్ స్పష్టం చేశారు. కానీ కన్నెపల్లి పంపులు నడపాలని.. అన్నారం, సుం దిళ్ల నింపాలని బీఆర్ఎస్ నేతలు కనీస బుద్ధిజ్ఞానం లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

**కిలాడీ కమిటీలోకి ఈటల రాజేందర్..**

తమ ముందు ఇప్పుడు రెండు కమిటీల నివేదికలు ఉన్నాయని.. ఒకటి ఎన్డీఎస్ఏ కమిటీ అయితే, మరొకటి కిలాడీ కమిటీదని రేవంత్ ఎద్దేవా చేశారు. కిలాడీ కమిటీకి చైర్మన్ కేసీఆర్, సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ అని విమర్శించారు. తాము ఏ కమిటీ చెప్పింది వినాలని ప్రశ్నించారు. "ఈటల రాజేందర్ పాత సోపతి వైపు మాట్లాడారు. రాజేందర్ అంటే గౌరవమే. కానీ ఆయన మాటలను గౌరవించే పరిస్థితి లేదు. ఆయనకు కొన్ని విజ్ఞప్తులు చేస్తున్నాను. ఒకటి కేంద్ర జలశక్తి శాఖ దగ్గరకు వెళ్లి, ఎన్డీఎస్ఏ చైర్మన్‌ను పిలిపించి కన్నెపల్లి వద్ద నీళ్లు ఎత్తిపోయాలని చెప్పాలి. ఎన్డీఎస్ఏ ఆ పనికి ఒప్పుకొంటే మేం పూర్తిగా సహకరిస్తాం. మూడు బ్యారేజీ ల కాంట్రాక్ట్ హరీశ్‌రావుకే ఇస్తాం.బినామీ కాంట్రాక్టర్లను పెట్టుకున్న హరీశ్‌రావు ఈసారి నేరుగా కాంట్రాక్టర్ కావొచ్చు. ఇక కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సెప్టెంబరు 1న జీవో ఇచ్చింది. కానీ చీకటి ఒప్పందం ఆ వి చారణను అడ్డుకుంటోంది? ఇప్పటికైనా సీబీఐ విచారణ చేసేలా ఈటల ప్రయత్నం చేయాలి. ఈటలకు మరో సూచన ఏంటంటే.. కేటీఆర్, హరీశ్‌రావు గజదొంగలు. ఆ దొంగల బ్యాచ్‌లో చేరొద్దు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక కాళేశ్వరం అవినీతిలో భాగస్వాములైన తెలంగాణరిటైర్డ్ ఇంజనీర్లకమిటీ కూడా తప్పుడు ప్రకటనలు చేస్తోందని మండిపడ్డారు.

## కేంద్ర క్యాబినెట్ ప్రక్షాళన?

### మంత్రుల రాజీనామాలు కోరే అవకాశం



**న్యూఢిల్లీ, జూలై 11: మీడియా టుడే**

ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ముగించుకొని శనివారం రాత్రి స్వదేశానికి చేరుకోవటం తో ప్రభుత్వంలో, అధికార బీజేపీలో మార్పులపై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. అయోధ్యలో విరాళాల చోరీ, ఈ20 పెట్రోల్‌పై వివాదం, నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తుండటం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ దిద్దుబాటు చర్యలు చేపట్టవచ్చని భావిస్తున్నారు. కేంద్ర మంత్రులందరి నుంచి రాజీనామాలు తీసుకుని, వారిలో తాను కోరు కున్నవారిని కొనసాగిస్తారని.. మిగతావారి స్థానంలో కొత్త వారిని నియమిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, మనోహర్‌లాల్ ఖట్టర్, హర్దీపసింగ్ పురి, భూపేంద్ర యాదవ్, ధర్మేంద్ర ప్రధాన్ తదితరులను పదవుల నుంచి తప్పించవచ్చని, దాదాపు అందరి శాఖలు మారతాయని చర్చ జరుగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉప ప్రధానిగా ప్రకటించి, ఆయనే తన వారసుడని మోదీ సంకేతాలిచ్చేందుకు కూడా వెనుకాడకపో వచ్చంటున్నారు. ఈ నేపథ్యంలో చాలామంది మంత్రులు తమ శాఖల్లోని పెండింగ్ ఫైళ్లను పరిష్కరిస్తున్నారని, కొద్ది మందికి మాత్రం కీలక నిర్ణయాలు తీసుకోవద్దని ఆదేశాలు అందాయని తెలిసింది.

## ముందుగా వందేమాతరమే ఆలపించాలి

**న్యూఢిల్లీ, మీడియా టుడే**




జాతీయ గేయం, జాతీయ గీతం, రాష్ట్ర గీతాలు ఆలపించడంపై కేంద్ర ప్రభుత్వం తాజా మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రాలకు రాష్ట్ర గీతాలు ఉన్నా ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించాలని స్పష్టం చేసింది. ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, అనంతరం రాష్ట్ర గీతం ఆలపించాలని తెలిపింది. ఈ క్రమాన్ని అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు మార్గదర్శకాలను పంపింది. తమిళనాడులో ఇటీవల కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం సమయంలో రాష్ట్ర గీతాన్ని చివర్లో పాడటంపై రాజకీయ దుమారం రేగడంతో కేంద్రం తాజా మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. 3 నిమిషాల 10 సెకండ్ల నిడివి గల 6చరణాల వందేమాతరం పాడే సమయంలో గౌరవంగా నిలబడాలని తెలిపింది.

### అమెరికాలో భారత సంతతి

## టెకీ షీతల్ హత్య

### ఇంట్లోనే కాల్చి చంపిన భర్త కిర్క్



**న్యూఢిల్లీ, జూలై 11: మీడియా టుడే**

అమెరికాలోని జార్జియాలో భారత సంతతి ప్రముఖ టెకీ, గూగుల్‌లో అత్యున్నత స్థానంలో ఉన్న షీతల్(57) దారుణ హత్యకు గురయ్యారు. కాబ్ కౌంటీలోని లారెల్ గ్రీక్ ట్రెయిల్‌లో ఉన్న తన ఇంట్లోనే షీతల్‌ను ఆమె భర్త కిర్క్ బీ విర్జీషియెన్ గత మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో తుపాకీతో కాల్చి చంపాడు. కిర్క్ కాల్పుల్లో వారి కుమారుడు జేసన్ (23) తీవ్రంగా గాయపడ్డాడు. కిర్క్‌ను పోలీసులు అరెస్టు చేశారు. షీతల్ భారత్, ఇంగ్లాండ్, ఘనా దేశాల్లో పెరిగారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి 1994లో జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పొందారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆమెకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. గత 20 ఏళ్లుగా గూగుల్ సంస్థలో నాయకత్వ హోదాలో ఉన్నారు. షీతల్ పేరుతో రెండు సాఫ్ట్‌వేర్ పేటెంట్లు కూడా ఉన్నాయి.

# వెయ్యి క్షిపణులు గురి పెట్టా!

- నాకు హాని తలపెడితే ఇరాన్ సర్వనాశనమే
- ఇరాన్‌పై ఏడాది పాటు దాడులు చేసేలా
- అమెరికా మిలిటరీ సిద్ధంగా ఉంది: ట్రంప్
- హోర్ముజ్ పూర్తిగా తెరుస్తున్నట్టు 24 గంటల్లో
- అధికారిక ప్రకటన చేయాలని ఇరాన్‌కు స్పష్టీకరణ
- నాన్న మరణానికి ప్రతీకారం తప్పదు: మొజ్తాబా



**వాషింగ్టన్ జూలై 11: మీడియా టుడే**

తనకు ఏదైనా హాని తలపెట్టినా, అలాంటి ప్రయత్నమేదీ చేసినా ఇరాన్ సర్వనాశనం అవుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌వైపు ఇప్పటికే వెయ్యి క్షిపణులు గురిపెట్టి ఉన్నాయని.. ఇంకా వేలకొద్దీ క్షిపణులు కూడా ప్రయోగించేందుకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీనిపై ఆయన ట్రూత్ సోషల్‌లో పలు పోస్టులు పెట్టారు. "నాకేమైనా అయితే ఏం చేయాలన్న దానిపై ముందే ఆదేశాలు ఇచ్చాను. ఇరాన్‌పై ఏడాది పాటు, అవసరమైతే ఇంకా ఎక్కువకాలం దాడులు చేయడానికి అమెరికా మిలిటరీ సర్వ సన్నద్ధతతో ఉంది. ఇరాన్‌లో మిగిలి ఉన్న అన్నింటినీ ధ్వంసం చేస్తుంది.." అని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, ఒప్పందంలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు, నౌకలపై దాడులు చేయబోమని హామీ ఇస్తూ 24 గంటల్లో అధికారిక ప్రకటన చేయాలని ఇరాన్‌కు అమెరికా అల్టిమేటం జారీ చేసింది. పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌కు ఈ అల్టిమేటం అందినట్టు యాక్సియోస్ వార్తా సంస్థ పేర్కొంది. 24 గంటల్లో దీనిపై ప్రకటన చేయకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించినట్టు వెల్లడించింది. ఇదిలా ఉండగా, అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో దెబ్బతిన్న యురేనియం శుద్ధి కేంద్రాలను ఇరాన్ పునర్నిర్మిస్తోందంటూ సీఎన్ఎస్ కథనం ప్రచురించింది. దాడుల్లో ఆయా స్థావరాలు దెబ్బతిన్నప్పటి, జూలై తొలివారం నాటి ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించి దీనిని గుర్తించినట్టు పేర్కొంది. ఇరాన్ పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో భాగమైన టలెఘాన్-2 భూగర్భ అణుశుద్ధి కేంద్రం వద్ద నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొంది. కాగా, కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందం అమలు విషయంలో ఇరాన్ మాట మీదే నిలబడి ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. అమెరికాతో ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం ఆయన శనివారం ఒమన్‌కు వెళ్లారు. ఇక అమెరికా మళ్లీ ఇరాన్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి దిగితే ఎదుర్కొనేందుకు అన్నిరకాలుగా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పీకర్ మొహమ్మద్ బఘర్ ఘలీబఫ్ పేర్కొన్నారు.

### టీఎంసీ మరో 12 బ్యాంకు

## ఖాతాల నిలిపివేత

**కోల్‌కతా, జూలై 11: మీడియా టుడే**



పశ్చిమ బెంగాల్ పోలీసులు టీఎంసీకి చెందిన మరో 12బ్యాంకు ఖాతాలను శుక్రవారం స్తంభింపజేశారు. రూ.440 కోట్లు ఉన్న మూడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాలను పాక్షికంగా నిర్వహించేందుకు కోల్‌కతా హైకోర్టు ఆ పార్టీని అనుమతించిన మరుసటి రోజే ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం స్తంభింపజేసిన 12 బ్యాంకు ఖాతాలు పలు పబ్లిక్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులకు చెందినవని సీనియర్ బెంగాల్ పోలీసు అధికారులు చెప్పారు. దీంతో మొత్తం రూ.1000 కోట్ల డిపాజిట్లు ఉన్నట్లు ఆరోపణలు ఉన్న 15 బ్యాంకు ఖాతాలను నిలిపివేసినట్లు అయ్యింది. కాగా కోల్‌కతా హైకోర్టు అనుమతించిన మూడు ఖాతాల నిర్వహణకు రిటైర్డ్ జస్టిస్ సుబ్రతాతాలుక్‌దార్‌ని ప్రత్యేక అధికారిగా నియమించింది. పార్టీ రోజు వారి ఖర్చులు, సిబ్బంది జీతాలు, కోర్టు వ్యవహారాల ఖర్చులకు మాత్రమే ప్రత్యేక అధికారి సంతకం చేసిన చెక్కుల ద్వారా ఈ ఖాతాల నుంచి చెల్లించాలి.

## ఈ20 పెట్రోల్‌పై ముందుకే వెళ్తాం: కేంద్రం




**న్యూఢిల్లీ, జూలై 11: మీడియా టుడే**

ఇథనాల్ కలిపిన పెట్రోల్‌తో వాహనాలు దెబ్బతింటున్నాయని దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న వేళ పెట్రోలియం, సహజవాయు శాఖ కీలక ప్రకటన చేసింది. 20% ఇథనాల్ కలిపిన పెట్రోల్(ఈ20) వల్ల వాహనాల మైలేజీ 3-5% వరకు తగ్గుతున్న మాట నిజమేనని అంగీకరిస్తూనే.. ఈ20 పెట్రోల్ ఉత్పత్తిపై వెనక్కు తగ్గేది లేదని స్పష్టంచేసింది. పెట్రోల్‌లో ఇథనాల్ కలపాలన్న నిర్ణయం హడావిడిగా తీసుకున్నది కాదని.. 2001 నుంచే ఈ పథకం అమలులో ఉందని తెలిపింది. దేశంలో ఇథనాల్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోవటంతో ఇంతకాలం ఇది వేగంగా ముందుకు సాగలేదని శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొంది. 'ఇథనాల్ పరిశ్రమకు కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ జాతీయ బ్యాంకులు ఏటా రూ.1 లక్ష కోట్ల వరకు రుణాలు ఇచ్చాయి. దేశవ్యాప్తంగా భారీగా మౌలిక వసతుల కల్పన కూడా జరిగింది. ఇప్పుడు ఇథనాల్ ఉత్పత్తి దేశంలో పూర్తిస్థాయిలో మొదలైంది. ఈ సమయంలో పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే పథకాన్ని రద్దుచేస్తే ఆ పెట్టుబడులన్నీ ఏం కావాలి? ఆ పరిశ్రమలో పెట్టుబడి పెట్టిన కంపెనీలు, రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఈ20 పెట్రోల్‌తో 5 శాతం వరకు మైలేజీ తగ్గటం నిజమే అయినా.. ఇతర ప్రయోజనాలతో పోల్చితే అదేమంత పెద్ద నష్టం కాదు. ఈ 20 పెట్రోల్‌తో వాహనాల ఇంజన్లు దెబ్బతింటాయన్నది నిజం కాదు. అందువల్ల ఈ విషయంలో ముందుకే వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది' అని పేర్కొంది.

### ఐఎన్ఎస్ మహేంద్రగిరి

## జాతికి అంకితం

### ఏఐ వచ్చినా సైనిక శక్తితోనే విజయాలు: రాజ్‌నాథ్‌సింగ్



**విశాఖపట్నం, జూలై 11 మీడియా టుడే**

రాబోయే కాలంలో ఏఐతో యుద్ధాలు చేసినా సుశిక్షితులైన సైనికుల పోరాటంతోనే విజయాలు లభిస్తాయని, అధునాతన టెక్నాలజీని సమన్వయం చేయడం సంప్రదాయ సైనిక వ్యవస్థలతోనే సాధ్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ముంబైలోని మజగావ్ డాక్‌యార్డులో నిర్మించిన స్టెల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి'ని విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళంలో శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఐఎన్ఎస్ మహేంద్రగిరిని ఆత్మనిర్భర్ భారత్ కింద 75% స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేశారు.

# తెలంగాణలో 80 వేల మంది మైనారిటీ విద్యార్థుల కోసం
# ఏఐ విప్లవానికి శ్రీకారం చుట్టిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 11:**
భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మైనారిటీ విద్యార్థులను సిద్ధం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది అని మైనారిటీల సంక్షేమం మరియు ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (ఎవీ=జు×ూ) పరిధిలోని 205 పాఠశాలలు మరియు కళాశాలల్లో చదువుతున్న దాదాపు 80 వేల మంది విద్యార్థుల కోసం ఏఐ(ూ×) రెడీనెస్ మరియు డిజిటల్ సేఫ్టీ ప్రోగ్రామ్ ప్రారంభించబడింది అని చెప్పారు. హీూాఖ చీవక్+వఅ మరియు డాక్సా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో 80 వేల మంది మైనారిటీ విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ ఏఐ(ూ×) సన్నద్ధత కార్యక్రమం ప్రారంభం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎవీ=జు×ూ, హీూాఖ చీవక్+వఅ మరియు డాక్సా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ణజూూ) సంయుక్త భాగస్వామ్యంతో అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేయడానికి డాక్సా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను గ్లోబల్ ఇంప్లిమెంటేషన్ మరియు స్ట్రాటజిక్ పార్ట్నర్‌గా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం ఆగస్టు 15, 2026 నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్రాజెక్టును ప్రభుత్వం మరియు విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా, సామాజిక బాధ్యతతో కూడిన భాగస్వామ్య విధానంలో పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థులు కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలు మరియు అవకాశాలను పొందేలా తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "కృత్రిమ మేధస్సు భవిష్యత్తు. ఇది ప్రపంచాన్ని అపూర్వమైన వేగంతో మార్చుతోంది. ఈ సాంకేతిక విప్లవంలో మన విద్యార్థులు వెనుకబడకుండా ఉండేందుకు ఎవీ=జు×ూ విద్యాసంస్థల్లో ఏఐ విద్య మరియు డిజిటల్ సేఫ్టీ శిక్షణను ప్రవేశపెడుతున్నందుకు మేము గర్విస్తున్నాం అని అన్నారు." "మేము హీూాఖ చీవక్+వఅతో మూడు సంవత్సరాల భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల జ్ఞానం, డిజిటల్ అవగాహన, విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యం మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడతాయని నాకు నమ్మకం ఉంది. ఏఐూ× ఇప్పుడు శాశ్వత వాస్తవం. మన పిల్లలు ఈ రంగంలో నాయకులుగా ఎదగడానికి సిద్ధంగా ఉండాలి." మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మహిళా సాధికారత మరియు యువతులకు సమాన అవకాశాల కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. "మహిళా సాధికారతకు మరియు మహిళల ఉపాధి అవకాశాల పెంపుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మన బాలికలు అత్యుత్తమ విద్యను పొందాలి, సాంకేతిక పరిజ్ఞానంపై ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి మరియు తమ తమ రంగాల్లో నాయకులుగా ఎదగాలి. బాలికల విజయానికి మార్గాలను సృష్టించడం మా అత్యున్నత ప్రాధాన్యతల్లో ఒకటి." ఏఐ ూ× రెడీనెస్ మరియు డిజిటల్ సేఫ్టీ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు, సాంకేతికతను బాధ్యతాయుతంగా మరియు సురక్షితంగా వినియోగించే విధానాలను కూడా నేర్చుకుంటారని మంత్రి తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించిన హీూాఖ చీవక్+వఅ వ్యవస్థాపకురాలు మరియు జజుూ శ్రీమతి అన్ని త్రివేది, డాక్సా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ జోసెఫ్ క్రిస్టోఫర్, ఎవీ=జు×ూ కార్యదర్శి శ్రీ బి. షఫియుల్లా మరియు ఎవీ=జు×ూ అధ్యక్షుడు శ్రీ ఫహీమ్ ఖురేషీ కృషిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "విద్య మరియు సాంకేతికత ద్వారా మన పిల్లలను సాధికారులుగా తీర్చిదిద్దాలనే ఉమ్మడి దృక్పథంతో పనిచేసిన అన్ని భాగస్వాముల కృషి వల్లే ఈ కార్యక్రమం సాధ్యమైంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మరియు మన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది." ఈ పాఠ్యాంశాన్ని గేమిఫైడ్ మరియు స్వీయ-అభ్యాస డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అందించనున్నారు. ఇందులో కృత్రిమ మేధస్సు, డిజిటల్ భద్రత, ఇంగ్లీష్ కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచన మరియు ఆవిష్కరణలపై ఇంటరాక్టివ్ మాడ్యూల్స్ ఉంటాయి. ఈ కార్యక్రమం దేశంలో మైనారిటీ విద్యార్థుల కోసం చేపట్టబడుతున్న అతిపెద్ద ూ× విద్యా కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుంది. అంతేకాకుండా, తెలంగాణను సాంకేతికత, ఆవిష్కరణలు మరియు సమగ్ర అభివృద్ధికి గ్లోబల్ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయాణంలో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

## -మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 11 :**
భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొనగా..కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌళిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు.





చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా,సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూముల రీ సర్వేకు సంబంధించి.. గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సమస్యలున్న చోట దరఖాస్తులు స్వీకరించి సత్వరం పరిష్కరించాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా జేపీఓ, ఏఈఓ, సర్వేయర్లను భాగస్వాముల్ని చేసి ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. భూములను రీ సర్వే చేసే లైసెన్స్ సర్వేయర్లు వెంటనే విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకు అవసరమైన పరికరాలను కొన్నింటిని ఇప్పటికే తెప్పించామని.. మరికొన్నింటిని త్వరలోనే తీసుకొస్తామని పేర్కొన్నారు.

# భువనగిరి నల్లగొండ రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలి

## ప్రజలు ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకోని అధికారుల, ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి వీడాలి : సిపిఎం డిమాండ్



**మీడియా టుడే వలిగొండ జూలై : 11**
భువనగిరి నల్లగొండ రహదారిపై అక్కంపల్లి నుండి టేకులసోమారం వరకు గుంతల మయమైన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు ప్రమాదాల గురవుతున్న పట్టించుకోని అధికారుల ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి వెంటనే వీడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజు అక్కంపల్లి స్టేజి వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భువనగిరి - నల్గొండ ప్రధాన రహదారి పై అక్కంపల్లి నుండి టేకుల సోమారం గ్రామం వరకు అనేక చోట్ల పెద్ద ఎత్తున గుంతలు పడి అనేకమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు కారులలో, ఆటోలలో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారని ఇటీవలీ కాలంలో ఆటో ద్విచక్ర వాహనలకు చెందిన ప్రయాణికులు ఈ గుంతలో పడి కాళ్లు చేతులు విరిగిపోయాయని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. గుంతల మయమైన రోడ్డు మరమ్మత్తులు చేసే విషయంలో ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వెంటనే రోడ్డు మరమ్మత్తుల కోసం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించని పక్షంలో పరిసర గ్రామాల ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున రోడ్డు దిగ్బంధనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, ఉండాడి పాపయ్య, శీలం ఇందిర, చేగూరి నగేష్,శవేముల నాగరాజు, మైసోళ్ళ నరేందర్, సురేందర్, ఆవనగంటి గణేష్, సల్మాన్, దుర్గయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలనకు కాంగ్రెస్ పెద్దపీట: KLR*

## లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా CMRF, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు

## అవినీతి అధికారులపై ACB దాడులు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 11 న్యూస్,**
కాంగ్రెస్ పాలనలో పారదర్శకతకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇప్పటికే CMRF, LOC చెక్కులను రోగులకు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారి సర్కార్.. భవిష్యత్ లో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులకు బదులుగా లబ్దిదారుల ఖాతాల్లోనే నేరుగా డబ్బును బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుందని KLR తెలిపారు. గత దీ=ూ హయాంలో చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులను ఆపార్టీ నేతలు దుర్వినియోగం చేయటం, అవినీతి పాల్పడటం తెలిసిందే. అందుకే ప్రజాపాలనలో అవినీతి లేకుండా... ప్రభుత్వ సేవలు అందించేలా నేరుగా లబ్ధిదారులకే నగదు అందేలా సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అన్ని శాఖాల్లో చర్యలు చేపట్టిందని లక్ష్మారెడ్డి చెప్పారు. అవినీతి అనకొండల భరతం పడుతున్న ప్రభుత్వం: KLRపలు శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులను గుర్తించి KLR రైడ్స్ చేసి పట్టుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చాక... సీఎం రేవంత్ రెడ్డి గారి పాలనలో అనేక మంది అవినీతి అధికారులను పట్టుకుని ఆస్తులను జప్తు చేసిందని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. ప్రజాపాలనలో నిజాయతీ, నిబద్ధత, పారదర్శకతకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఖూ= గుర్తు చేశారు. ??ఏశాఖలోనైనా అవినీతి అధికారులను పట్టిస్తే... రూ. లక్ష బహుమతి ఇస్తానని గతంలోనే లక్ష్మారెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి KLR గారు

# షాబాద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తుండగా చేవెళ్లలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అరెస్ట్

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 11 న్యూస్,**



షాబాద్‌లో జరిగిన విషాద ఘటనలో బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు బయలుదేరిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారిని, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, పద్మా దేవేందర్ రెడ్డి గారితో కలిసి చేవెళ్లలో పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ,"ఒకే కుటుంబంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్తుంటే అడ్డుకోవడం అత్యంత బాధాకరం. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేసి, ప్రజల ప్రాణాలు, భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. షాబాద్‌లో జరిగిన ఈ విషాద ఘటనకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలి" అని పేర్కొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి గారు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 11 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గంలో 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=)' కార్యక్రమంపై వివరణ- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంపై టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగాకలిసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుడటిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారుఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ.మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ పరంగా చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమ ప్రగతిని, క్షేత్రస్థాయిలో సాధించిన విజయాలను బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి దేప భాస్కర్ రెడ్డి గారు కూలంకషంగా వివరించారు.??మహేశ్వరం నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమం అత్యంత విజయవంతంగా, చాలా అద్భుతంగా నిర్వహించబడింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలోని తప్పులను సరిదిద్దేలా మా శ్రేణులు అంకితభావంతో పనిచేశాయి."??మహేశ్వరం నియోజకవర్గంలో ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఇంత బాధ్యతాయుతంగా, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లినందుకు గాను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ KLR గారిని ఽ బూత్ ఇన్‌ఛార్జ్‌లను బీఎల్ఏలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ప్రత్యేకంగా అభినందించారు.??రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి, ప్రజా పక్షపాత కార్యక్రమాలకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి ఇవ్వడం జరిగింది

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 11 న్యూస్,**



ఈరోజు మహేశ్వరం నియోజ కవర్గంలోని GHMC బడంగ్పేట్ సర్కిల్ 16, ప్రశాంతి హిల్స్ 58 వ డివిజన్ బూత్ 212 లో ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి ఇవ్వడం జరిగింది BLO భాస్కర్ తో పాటు BLA 2 దీఖూ పార్టీ నుండి ఇంద్రావత్ రవి నాయక్ గారు పాల్గొని నింపి ఇవ్వడం జరిగింది

# ముంబై - హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను జహీరాబాద్ మీదుగా నిర్మించాలి

## కేంద్ర మంత్రికి ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి విజ్ఞప్తి

**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూలై 11 :**



?ముంబై - హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను జహీరాబాద్ మీదుగా నిర్మించాలని కోరుతూ బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ముంబై - హైదరాబాద్ మధ్య జహీరాబాద్ కు తక్కువ దూరం కలిగిన మార్గంగా ఉంటుందన్నారు. ఇక్కడ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ ఉన్నాయని, జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతాల్లోని వందలాది జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల అభివృద్ధికి, లక్షలాది మంది ఉద్యోగులు, వ్యాపారవేత్తల రవాణా సౌకర్యానికి ఈ బుల్లెట్ ట్రైన్ రూట్ ఎంతో కీలకంగా మారుతుందన్నారు. ?తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రాంతీయ అనుసంధానానికి, ఆర్థిక వృద్ధికి ఈ మార్గం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై తగిన ఫీజిబిలిటీని చూసి, జహీరాబాద్‌ను ప్రధాన స్టేషన్‌గా పరిగణించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**జగిత్యాల మీడియా టుడే- జూలై 10**



జగిత్యాల పట్టణంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి గారు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, శ్రీ బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధి, జాతీయవాద భావజాలం, ప్రజాసేవ పట్ల ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరెన్నో సంవత్సరాలు సేవలందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి, ూజూ రాజు, సిపెల్లి రవీందర్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, రగిల్లా సత్యనారాయణ,లింగాంపెట్ శ్రీనివాస్, కొండ లక్ష్మణ్,ఆంకర్ సుధాకర్, చీటీ శేఖర్ రావు,కిషోర్ సింగ్ , బాశెట్టి ప్రభాకర్, కట్ట విజయ్, ద్యవనపెల్లి జ్ఞానేశ్వర్ , లింగాల శ్రీకాంత్ రావు, ఎడమల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోగికర్ మహేందర్, గొడిషేల నాగరాజు, బుర్ర ప్రమోద్, సబ్బ దేవరజమ్, కుర్మచలం సతీష్, ఎర్ర శ్రీనివాస్, కృష్ణ, పదం మహేందర్ , బిట్టు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారంల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 11**

రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయాలి -- బీఎల్వోలు, సూపర్వైజర్లకు కలెక్టర్ ఆదేశం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఆర్డీఓ కార్యాలయంతో పాటు పట్టణంలోని కేడీఆర్ నగర్, చందాపూర్ గ్రామాల్లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి బీఎల్వోలు, సూపర్వైజర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బీఎల్వో రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వాలంటీర్ల సహాయాన్ని తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలు నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సంబంధిత బీఎల్వోలకు తిరిగి అందజేయాలని విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఫారాలను సమర్పించని పక్షంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉందని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించిన కలెక్టర్, 2002 ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను గుర్తించడంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. అనంతరం కేడీఆర్ నగర్‌లో తనిఖీ నిర్వహించిన కలెక్టర్, కొంతమంది బీఎల్వోలు ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు అందజేసి, సకాలంలో వాటిని సేకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కఠినంగా హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇంటర్ సర్టిఫికెట్‌లు ఇవ్వకుంటే గుర్తింపు రద్దు చేస్తాం

## ప్రైవేటు కళాశాలలకు జిల్లా - ఇంటర్ విద్య అధికారి హెచ్చరిక



**నిజామాబాదు జులై 11 (మీడియా టుడే ప్రతినిధి):**

ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులకు ఫీజుల బకాయిల పేరిట సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తే ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ఆ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపూడి రవికుమార్ హెచ్చరించారు. గత మార్చి వార్షిక, మే సప్లిమెంటరీ పరీక్షలలో ఇంటర్ పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పై చదువుల కోసం వారికి ఇవ్వాల్సిన టీ.సీ. లు, బోనోఫైడ్ ఇతర ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి ఇబ్బందులకు గురి చేసే కళాశాల యాజమాన్యాల పై బోర్డు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు కళాశాలల పై ఇంటర్ బోర్డు కు నివేదిస్తామనీ జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు.

# ఆర్మూర్ మెడిసిటీ మెడికల్‌లో భారీ చోరీ




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 11 :**

ఆర్మూర్ పట్టణంలోని మెడిసిటి మెడికల్ లో తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మహారాష్ట్ర నుండి టాట సుమో లో వచ్చి ఒక లక్ష పదివేల రూపాయలు దొంగలించినట్లు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ అధికారి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ షాప్ లో ఉన్న సి.సి ఫుటేజ్ ఆధారంగా, ప్రత్యేక బృందం పెట్టి, దుండగులను పట్టుకుంటామని తెలిపారు, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ తెలిపారు. అలాగే పట్టణంలో ఎక్కడైనా గాని అనుమానస్పదంగా కనిపించే వ్యక్తులను ప్రజలు గుర్తించి పోలీస్ స్టేషన్ నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ కూడా తెలిపారు.

# మహిళ మెడలో మంగళసూత్రం చోరీ

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

**నిజామాబాదు జులై 11 (మీడియా టుడే ప్రతినిధి):**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్-3 పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బ ప్రాంతంలో తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలో నుంచి మంగళసూత్రాన్ని , కమ్మలు అపహరించిన ఘటనకు సంబంధించి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంఘటన స్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితురాలితో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం దర్యాప్తు అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ , ఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను వెంటనే పరిశీలించాలని , నిందితులను గుర్తించి అత్యంత వేగంగా అరెస్టు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని , నేరస్తుల కదలికలను సాంకేతిక ఆధారాలతో విశ్లేషించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( అడ్మిన్ ) శుభం ప్రకాష్ , నిజామాబాదు ఎ.సి.పి ప్రకాష్ , టౌన్ సి.ఐ శ్రీనివాస్ రాజ్ , టౌన్ 3 ఎస్.ఐ హరిబాబు , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యాన్ని పేదలకు అందుబాటులో ఉంచాలి: సిపిఎం



**నిడమనూరు మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

పేదలకు విద్యా,వైద్యాన్ని అందుబాటులో ఉంచి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. శనివారం నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల,నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని సిపిఎం మండల కమిటీ బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ముకుందాపురంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ,పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ఆరోగ్య ఉప కేంద్రం ద్వారా చుట్టూ ఉన్న పరిసర గ్రామాల ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉండే అవకాశం ఉందని,పేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి రోగాలకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించి బంగారు భవిష్యత్తు భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందని ఆయన అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల వల్ల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, రోజురోజుకు ప్రైవేటు విద్యాసంస్థల సంఖ్య అధికమవుతుందని, ఫీజుల దందాపై వారి ఆగడాలను అరికట్టడం లో ప్రభుత్వం విఫలం అవుతున్నాయని అన్నారు. పాఠ శాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అన్ని సబ్జెక్టులకు సరిపడా ఉపాధ్యాయుల కొరతను నివారిశీచాలని, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలుకి తీయడంలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయని ప్రత్యేకమైన వ్యాయమ ఉపాధ్యాయులను అన్ని పాఠశాలలకు కేటాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని,ఫిల్టర్ వాటర్ అందించడానికి ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలన పర్యవేక్షణ తప్పనిసరిగా అవసరమని అన్నారు. ముకుందాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండడానికి కావలసిన వంటశాల లేదని పాత పరదాల చాటున అతి కష్టం మీద వంట చేస్తున్నారని వెంటనే యుద్ధ ప్రాతిపదికనా వంటశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపి ఆరోగ్య కేంద్రాన్ని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి వైద్య సేవలు అందించాలని, పాఠశాలలో వంటగదిని ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల కష్టాలను తీర్చాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్,వెంపటి మహేష్,ఆవుల శివ,ఆవుల అంజి తదితరులు పాల్గొన్నారు


# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 11**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, భూ భారతి ద్వారా రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న సాదాబై నామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు నిర్దేశించిన పేమెంట్ అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బం



దులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. వీసి అనం తరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ భూముల రీసర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సర్వే ఏడికి ఆదేశించారు. ఇందుకోసం లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగిం చుకోవాలని, ఆ దిశగా వారికి సమాచారం అందించి వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. సమావే శంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సర్వే ఏడి శ్రీనివాసులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు డిమాండ్

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 11:**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (సిపిఎం) చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కైతాపురం గ్రామంలోని దళితవాడలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి అనేక సమస్యలను తెలుసుకుని నమోదు చేశారు. సర్వేలో ప్రధానంగా గత మూడు నుంచి నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు తెలిపారు. వాటర్ ఫిల్టర్ మరమ్మతులు చేయకపోవడంతో మంచినీటి కోసం ప్రతి క్యాన్‌కు రూ10 చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,వీధిలైట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని, అర్హులైన దళిత కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు అందించాలని గ్రామ ప్రజలు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు డిమాండ్ చేశారు. గ్రామంలోని తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించి, దళితవాడలో ఉన్న అన్ని మౌలిక సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. లేదంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన



కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య యాట బాలరాజు మండల సహాయ కార్యదర్శి నేరేడు మహేష్ మండల నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఉచిత కంటి క్యాంప్



**నిజామాబాదు జులై 11 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్లో జర్నలిస్టులకు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంపులో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ.. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి క్యాంపులో ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఫ్రీ విలేజ్ కార్డును సైతం జర్నలిస్టుల కోసం అందజేశారని, ఇందులో జె హెచ్ ఎస్ ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా కంటి ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇచ్చే కార్డు తో పాటు జెహెచ్ఎస్ లో ఉచిత ఓపి,ఉచిత కంటి పరీక్షలు, ఉచిత సర్జరీలు నిర్వహిస్తారని తెలిపారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కు వెళ్లకుండా నిజామాబాద్ అగర్వాల్ ఆసుపత్రిలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రామమందిరంలో చోరీలకు నిరసనగా " వీహెచ్" మౌనదీక్ష "

## సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 11**

అయోధ్య రామమందిరం విరాళాల చోరీ వ్యవహారానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యతవహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు శనివారం మౌన దీక్ష చేపట్టారు. ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వీహెచ్ మౌన దీక్షకు పూనుకోగా, ఆయన దీక్షకు మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల విరాళాలు స్వాహా కావడం, భక్తితో ఇచ్చిన కానుకలను దొంగిలించడం వల్ల భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్ని విమర్శించారు. రామనామాన్ని నిత్యం స్మరించే కమలనాథులు రామ మందిరంలో జరిగిన చోరీలపై చోద్యం చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. రామ మందిరం అనేది కోట్లాది హిందువుల ఆత్మగౌరవానికి, విశ్వాసానికి సంబంధించిన అంశమని, అలాంటి పవిత్ర కార్యక్రమంలో జరిగిన భారీ అవినీతిని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం దాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మతాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని, మతం పేరుతో జరిగే దోపిడీని, మోసాన్ని కాంగ్రెస్ పార్టీ సహించబోదని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. రాముడి పేరును రాజకీయాలకు, దోపిడీకి ఉపయోగించడం కమలనాథులకు క్షంతవ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కేంద్రం వెంటనే స్పందించి విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక అని, ఆయన పేరుతో అక్రమాలు చేస్తే ప్రజలు సహించరని స్పష్టం చేశారు.. ఈ దీక్ష ద్వారా కేంద్రానికి కనువిప్పు కలిగించాలన్నదే తమ ఉద్దేశం" అని అన్నారు. కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రమైనదిగా భావించే అయోధ్య రామమందిరంలో నిధుల చౌర్యం వ్యవహారం భక్తులను కలవరపర్చిందన్నారు. ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరదించుతూ 2024 జనవరిలో అయోధ్య రామమందిరం ప్రారంభం కాగా, కేవలం రెండున్నర ఏళ్లలోనే ఈ విధమైన ఘటనలు చోటుచేసుకోవడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. దోషులకు శిక్ష పడాల్సిందేనన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గడ్డం నర్సయ్య, అలువాల కోటి, పసుల వెంకటి,తోపాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలపై మట్టి మాఫియా దండయాత్ర

## లక్ష్మీదేవిపల్లిలో అర్ధరాత్రి జేసీబీల గర్జన.. అధికారుల మౌనం ఎందుకు

**లక్ష్మీదేవిపల్లి : జూలై 11 వినోద్ మీడియా టుడే**

లక్ష్మీదేవిపల్లి మండలంలో ప్రకృతి సంపదపై అక్రమార్కులు దండెత్తినట్లు వినిపిస్తున్నాయి. అర్ధరాత్రి చీకటిని ఆసరాగా చేసుకుని భారీ జేసీబీలు, ట్రాక్టర్లతో గుట్టలను తవ్వి మట్టిని తరలిస్తున్న ఘటనలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.పగలు కనిపించని యంత్రాలు రాత్రి మాత్రం గర్జిస్తుండగా, గుట్టలు ఒక్కో అడుగు చొప్పున మాయ మవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, పర్యావరణ సమతుల్యతకూ తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.ఇంత బహిరంగంగా తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ, రెవెన్యూ, మైనింగ్, పోలీసు, పంచాయతీ శాఖలు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. "చట్టం సామాన్యులకేనా...? అక్రమార్కులకు వర్తించదా...?" అంటూ ప్రజలు నిలదీస్తున్నారు.స్థానికుల ఫిర్యాదులు ఉన్నప్పటికీ, తవ్వకాలు ఆగకపోవడం అనుమానాలకు తావిస్తోంది. "ఎవరి అండతో ఈ అక్రమ దందా సాగుతోంది?", "అధికారుల మౌనం వెనుక కారణమేంటి?" అనే చర్చ గ్రామంలో జోరుగా సాగుతోంది.ప్రకృతి ఒడిలో నిలిచిన గుట్టలు నేడు మట్టి మాఫియా చేతిలో బలవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రేపటి తరాలకు ఈ



గుట్టలు ఫోటోలలో మాత్రమే కనిపించే పరిస్థితి వస్తుందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలి లేకపోతే ప్రకృతిని కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు మరింత బలపడతాయి అని అక్కడ గ్రామస్తులు మండిపడుతున్నారు

# ఈ నెల 24లోగా ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి

**అర్హుల ఓటు తొలగిపోకూడదు - అనర్హుల ఓటు జాబితాలో ఉండకూడదు.**

**ఒక వ్యక్తి ఒక ఓటు మాత్రమే కలిగి ఉండాలి.**

**అచ్చంపేట లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 11):**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని 2వ వార్డు సాయినగర్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం పరిశీలించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా రామ్‌సింగ్ అనే ఓటరు వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, ప్రజల నుంచి తిరిగి స్వీకరించినదరఖాస్తులు, వాటి ఆన్‌లైన్ నమోదు, పెండింగ్‌లో ఉన్న ఫారాలు, నమోదు పురోగతి వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిబిఎల్ ప్రతిరోజు 60 మంది ఓటర్ల వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 24వ తేదీలోగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని రెవెన్యూ, ఎన్నికల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడైన పౌరుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని, ఎవ్వరూ ఈ ప్రక్రియకు ఏ ఒక్క అర్హులైన ఓటర్ దూరం కాకుండా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనర్హులైన ఓట్ల తొలగింపు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుని చర్చించిన అనంతరమే తుది నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అర్హులైన ఒక్క ఓటు కూడా పొరపాటున తొలగిపోకుండా, అదే సమయంలో అనర్హులైన ఓట్లు జాబితాలో కొనసాగకుండా అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లాలోని వేర్వేరు నియోజకవర్గాల్లో లేదా ఇతర జిల్లాల్లో ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓటర్లు నమోదు కావడం చట్టవిరుద్ధమని జిల్లా ఎన్నికల అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ హెచ్చరించారు. భారత ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్ (డి ఎస్ ఈ) సాఫ్ట్‌వేర్ ద్వారా డూప్లికేట్ ఓట్లను సులభంగా గుర్తించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సాంకేతిక వ్యవస్థతో ఒకే వ్యక్తి పేరుతో వివిధ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఏడాది వరకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. అలాంటి కేసులు గుర్తించిన వెంటనే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడమే భారత ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. చిరునామా మార్పు, పేరు, వయస్సు, కుటుంబ వివరాల్లో మార్పులు ఉన్నవారు కూడా సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను కచ్చితంగా అమలు చేస్తూ ప్రజలకు విశ్వసనీయమైన ఓటర్ల జాబితాను అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు, బి ఎల్ ఓ తిరుపతమ్మ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.


## ప్రపంచ జనాభా దినోత్సవం, జాతీయ నులిపురుగుల

# నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-వర్షాకాలంలో డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి - -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రపంచ జనాభా దినోత్సవం (11-07-2026) సందర్భంగా మరియు ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ఖమ్మం పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, సమతుల్య కుటుంబ వ్యవస్థ, బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవాలని, దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు.వర్షాకాలం ప్రారంభమైనందున దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట పాత్రల శుభ్రత, ఆహార నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి



సూచించారు.ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు, అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని, ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో తరచుగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పి హెచ్ సి ఎం వి పాలెం నుంచి మరియు హెచ్ఈఓ బద్రు,ఆశాలు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 11)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని నల్లమల్ల కొండపై వెలసిన శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని శనివారం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె శరత్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో గణపతి పూజ కుంకుమార్చన స్వామి వారి అభిషేకం కార్యక్రమాలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదం అందించి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కుటుంబ సభ్యులు ఆలయం చాలా బాగుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో శ్రీశైలం గిరి ప్రదక్షణ.

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 11)**



శ్రీశైలం గిరి ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులు కట్ట సుధాకర్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ప్రత్యేకపూజలు,అభిషేకం..స్వామి వారికి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి .. ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బంది అధికారులు. పూజారులు శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నుండి వచ్చిన చైర్మన్ పలకమండలి సభ్యులను . ఈఓ శ్రీనివాసరావు ని వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికి వారికి ప్రత్యేక ఏర్పాటు చేశారు.స్వామివారికి అభిషేక అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి కుంకుమార్చన మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం పాలకమండలి సభ్యులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానం పూజారులు అధికారులు శ్రీశైలంకి ఉత్తరద్వారంగా ఉన్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రం నుండి మొదటిసారిగా గ్రిది ప్రదక్షణ చేయడమనేది చాలా గొప్ప సంకల్పమని వారు శ్రీశైలం నాలుగు ద్వారాలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.శ్రీశైలం భ్రమరాంబికా అమ్మవారు. శ్రీ మల్లికార్జున స్వామి వారి. దివ్యానుగ్రహం మీ అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగిందనిఈ యొక్క గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేకంగా చేయించడం అనేది చాలా గర్వించదగ్గ విషయమని శ్రీశైలం దేవస్థానం అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా కోదాడ బస్టాండ్ నిర్మాణం

**ఐదున్నర ఎకరాల స్థలంలో రూ 16.92 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**




**కోదాడ, జూలై 11(మీడియా టుడే)-:**

కోదాడ నూతన బస్టాండ్ నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా,రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ఐదున్నర ఎకరాల స్థలంలో రూ. 16.92 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేసేలా రూపుదిద్దుకోనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు,కండక్టర్లు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలు సైతం ఆర్టీసీని తమ సొంత సంస్థగా భావించి ఆదరించాలని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కృషితో చిరస్థాయిలో గుర్తుండేలా నూతన బస్టాండ్ కు కృషి చేశారని అన్నారు. కోదాడ బస్ డిపో పరిధిలో 700 బస్సులు రోజుకు 30 వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది ప్రయాణికులలో 30 లక్షల మంది రూ. 11,400 కోట్ల విలువైన మహిళలు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. అలాగే దేశంలోనే మొదటిసారిగా మహిళా సమాఖ్యలకు బస్సులు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నామన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు రవాణా శాఖను సమర్థవం తంగా నడిపిస్తూ ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తున్నట్లు కొనియాడారు. రాష్ట్రంలోనే ఎక్కడా ఇవ్వని నిధులను కోదాడ బస్టాండ్ కు ఇచ్చారని అన్నారు. మూడున్నర దశాబ్దాల కోదాడ నియోజకవర్గంలో తన అనుబంధం బలమైనదని వందల కోట్ల నిధులను వెచ్చించి నియోజకవర్గానికి తాగు సాగునీరు, వంద పడకల ఆసుపత్రి,జవహర్ నవోదయ స్కూల్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కొన్ని వేల ఎకరాలు నీరు అందించడానికి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలంగాణకు ముఖద్వారం అయిన కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొన సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఇవ్వని నిధులను కోదాడ బస్టాండ్ కు ఇచ్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో కోదాడ బస్టాండ్ ను ఆధునిక ప్లాట్ ఫామ్ లతో ఎయిర్ పోర్ట్ ను తలపించేలా ఉంటుందని అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు నిర్మాణం జరుగుతుందన్నారు.అనంతరం కోదాడ నుంచి వయా నరసింహుల గూడెం,మోతే ప్రయాణించే బస్సును వారు జెండా ఊపి ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ తిరుపతమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్  లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి




ఇల్లంతకుంట మండల రిపోర్టర్
మీడియా టుడే , జూలై 11

ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. "ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత-నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

## డా. వేణుగోపాల్ రావు, సీనియర్ వెటర్నరీ వైద్యాధికారి

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, ప్రతినిధి: జూలై 11**
వర్షాకాలంలో పశువుల ఆరోగ్య సంరక్షణ విషయంలో రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూర్యాపేట మండలం, టేకుమట్ల గ్రామ పశువైద్యశాల సీనియర్ వెటర్నరీ వైద్యాధికారి డా. వేణుగోపాల్ రావు సూచించారు. వర్షాల కారణంగా పశువుల కొట్టాల్లో తేమ, బురద, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి వైరస్‌లు, బ్యాక్టీరియా, పరాన్నజీవులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా గాలికుంటు, గొంతువాపు (హెచ్.ఎస్), బ్లాక్ క్వార్టర్ (బి.క్యు), కడుపులో నులిపురుగులు, చర్మవ్యాధులు వంటి వ్యాధులు ఈ కాలంలో ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందన్నారు. పశువుల కొట్టాలను ప్రతిరోజూ శుభ్రపరచడంతో పాటు వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, తడిసిన లేదా బూజు పట్టిన మేతను పశువులకు వేయకూడదని సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు, పౌష్టికాహారం అందించడం ద్వారా పశువులలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే టీకాల కార్యక్రమాలను రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని, పశువులకు నిర్ణీత సమయంలో టీకాలు వేయించడం, డీవార్మింగ్ చేయించడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. పశువులకు జ్వరం, ఆకలి మందగించడం, నోటి నుంచి లాలాజలం కారడం, కుంటుతూ నడవడం, విరేచనాలు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప పశువైద్యశాలను సంప్రదించాలని సూచించారు. స్వయంగా మందులు వాడకుండా పశు వైద్యుల సలహా మేరకే చికిత్స చేయించాలని కోరారు.




వర్షాకాలంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే పశువులను వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవడంతో పాటు పాల ఉత్పత్తి, పశువుల ఉత్పాదకత కూడా మెరుగుపడుతుందని డా. వేణుగోపాల్ రావు తెలిపారు.

# ప్రతి ఓటరు చైతన్యం కావాలి

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అవగాహన ప్రచారం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్ )2026లో భాగంగా గత నెల 25న తెలంగాణతోపాటు 16 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల గణన ప్రక్రియ ప్రారంభమైందని, దీనికి గాను బిఎల్వోలు ఇంటికి వచ్చి ఎన్యుమరేషన్ ఫారం ను ఇవ్వడం జరుగుతుందని, దానిని జాగ్రత్తగా నింపి తిరిగి బిఎల్ఓ కు ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఈ విషయమై ప్రతి ఓటరు చైతన్యంగా ఉండి నిర్లక్ష్యం చేయకుండా ఓట్లను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నియోజకవర్గం స్థాయిలో విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారని, అదేవిధంగా ఓటర్లకు సహకరించడానికి కాంగ్రెస్ పార్టీపరంగా బిఎల్ఏ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వారు అందుబాటులో ఉంటారని,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈరోజు బి ఎల్ ఓ, గ్రామ కార్యదర్శి శంకర్ ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో మల్లి బాబు యాదవ్ ఇంటికి విచ్చేసి, ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడం జగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలాంటి లోపాలు లేకుండా నింపి బిఎల్ఓ కు ఈనెల 24 లోగా తిరిగి ఇవ్వాలని, అప్పుడే వారి పేరు ఓటర్ల జాబితాలో ప్రచురించడం జరుగుతుందని, లేనిపక్షంలో అర్హులై ఉండి కూడా ఓటును పోగొట్టుకోవాల్సిన అవసరం ఉంటుందని, ఓటే కదా పోతే పోయిందిలే అని నిర్లక్ష్యం వహించ కూడదని, రాబోయే రోజులలో ఓట్లను పరిగణన లోకి తీసుకొని ప్రభుత్వం పథకాలను అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దేశంలో కొత్తగా చొరబడిన వారు, ఒకే వ్యక్తి రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉండిన వారు, చనిపోయిన వారు ఓట్లకు అనర్హులని, అలాంటి వారి ఓట్లు తొలగించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఎన్యుమరేషన్ ఫారం లు సరిగా అవగాహన లేక నింప లేకపోతే బి ఎల్ వో లు మరియు బిఎల్ఏలు దగ్గరుండి ఫారంలు నింపించాల్సిన అవసరం ఉందని, లేకపోతే అర్హులైన ఓట్లు తొలగించబడే అవకాశం ఉందని, నిర్దేశించిన ఈనెల 24వ తేదీని పొడిగించే అవకాశం కూడా లేదని ఎన్నికల సంఘం ప్రకటించడం జరిగిందని, పేర్లలో ఏమైనా మార్పులు ఉంటే బిఎల్వోలు దగ్గర ఫారం 6, ఫారంశీ. 8 ద్వారా సరి చేయించుకోవచ్చని, ఒకవేళ ఒకచోట కాకుండా రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నవారు శిక్షార్హులౌతారని తెలిపారు. కావున ప్రతి ఓటరు జాగ్రత్తగా ఉండాలని, ఫారం ను జాగ్రత్తగా నింపి ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది వంశీ,బిఎల్ఏ లు పాటిబండ్ల ప్రసాద్ బానోత్ రాములు, జక్కంపూడి వెంకటేశ్వర్లు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది

**-జూనియర్ సివిల్ జడ్జి సరళరాణి --జర్నలిస్టుల పాత్ర కీలకం ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి**

**-అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీమా పత్రాల పంపిణీ**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 11:**
ప్రజలకు మేలు చేసే సమస్యలను జర్నలిస్టులు వెలికి తీసి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలని జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాద భీమా పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రమాద బీమా చేయించడం అభినందనీయమన్నారు. వార్తా సేకరణ కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా ఎంతో అవసరం అన్నారు. అదే కాకుండా జర్నలిస్టులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోగలుగుతామన్నారు. వృత్తితో పాటు ఆరోగ్యం సైతం ముఖ్యమని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా జర్నలిస్టులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఏ.సీ.పీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైందన్నారు. 24 గంటలు వార్తా సేకరణకు వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా చేయించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు సమాజంలో ఉన్న చెడును వెలికి తీసి నివారణకు కృషి చేయాలన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేదలకు తోచిన సహాయం చేస్తున్నానని చెప్పారు. జర్నలిస్టులు అడగగానే ప్రమాద బీమా చేయించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానన్నారు. అనంతరం నవనాథపురం జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలను న్యాయమూర్తి సరళారాణి, ఏ.సీ.పీ వెంకటేశ్వర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పంపిణీ చేశారు. నవనాథపురం కార్యవర్గానికి ఫౌండేషన్ ద్వారా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్,




ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి అర్గుల్ అజీమ్, సలహాదారులు బారడ్ గణేష్, మంచిర్యాల నరేందర్, సభ్యులు గోజూరు మహిపాల్, తమ్మె వినోద్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, జర్నలిస్టులు విన్సెంట్, శ్రావణ్, మోహన్ రెడ్డి, గణేష్ గౌడ్, గటడి అశోక్, చరణ్ గౌడ్, సామ సురేష్, వెంకటేశ్వర్ గుప్తా, మహేష్, లిక్కి శ్రావణ్, మోహన్ బాబు, ముఖేష్, గటడి అరుణ్, గటడి రాజ్ కుమార్, రాంపూర్ శ్రావణ్, చిరంజీవి, పోహార్ కిరణ్, నితీష్, విట్టల్, సంజీవ్, హనీఫ్ ఫౌండేషన్ సభ్యులు ఒడ్డెన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్ దీపక్ తివారి

**కుల్కచర్ల(మీడియా టుడే)జూలై 11**
ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం కుల్కచర్ల మండలంలో ఈ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఎటువంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని



సూచించారు.
?ఓటర్లకు సూచన: ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే బిఎల్ఓలను సంప్రదించాలి లేని పక్షంలో ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు.పాఠశాల సందర్శన: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థినులతో మాట్లాడి, ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 15 నాటికి విద్యార్థులందరికీ యూనిఫామ్‌లు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎంపిడిఓ రామకృష్ణ, విద్యాశాఖ అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# గోపాల్ కుటుంబానికి అండగా ఉంటా

## సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్- ఒక లక్ష , తక్షణ ఆర్థిక సహాయం



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , జూలై 11

నేరెళ్ల గ్రామానికి చెందిన యాదవ సంగం మాజీ అధ్యక్షుడు,గంధం గోపాల్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గోపాల్ మృతి బాధాకరమని పేర్కొంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు గోపాల్ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.1 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు,మీసాల కృష్ణ తెలిపారు. గోపాల్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కేటీఆర్ ఆకాంక్షించినట్లు చెప్పారు. అలాగే గోపాల్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు మాట్ల మధు, కృష్ణ, బండి దేవేందర్ యాదవ్, బొడ్డు శ్రీధర్ బి.ఆర్.ఎస్. పార్టీ మండల శాఖ పక్షాన కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు

# కేజీబీవీ యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా విద్యాధికారి విజయకుమారి

**మహబూబ్‌నగర్. జూలై11 ( మీడియా టుడే)**
మహబూబ్‌నగర్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్య బాలిక విద్యాలయాలలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కేజీబీవీలయందు ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్ష ఆదివారం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగును అందుకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడినవి అని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ కుమారి పత్రికా ప్రకటనలో తెలిపినారు.ప్రవేశ పరీక్షకు గాను మూడు పరీక్ష సెంటర్లు కేజీబీవీ మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీ మహబూబ్‌నగర్ రూరల్ కేజీబీవీ భూత్పూర్ యందు నియమించిన చీఫ్ సూపర్డెంట్లు మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు అబ్జర్వర్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు మరియు స్టాఫ్ సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లులకు వర్చువల్ మీటింగ్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి కేజీబీవీ యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆరవ తరగతి పరీక్ష ప్రవేశ పరీక్షకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసిన్నాట్లు వారు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించినారు. సీఎస్, డీఓ. మరియు నియమించిన సిబ్బంది సరియైన సమయం లో ఎక్సమ్ సెంటర్ కు చేరుకోవాలని కోరినారు. పరీక్ష వ్రాసే విద్యార్థుల స్పెషల్ ఆఫీసర్స్ విద్యార్థుల వెంబడి వచ్చి, పరీక్ష ఐ పోయాక సురక్షితంగా తీసుకొని పోవాలి.ఇట్టి మీటింగులో అసరా ఖాద్రీ జి ఈ సి ఓ. లక్ష్మణ్ సింగ్ మండల విద్యాధికారి మహబూబ్‌నగర్ అర్బన్. కృష్ణయ్య. మహబూబ్‌నగర్ రూరల్ ఉషారాణి భూత్పూర్ మరియు చీఫ్ సూపర్డెంట్లు రామచందర్. వెంకట్ రాములు యాదయ్య జిహెచ్ఎంలు డిపార్ట్మెంట్ అధికారులు శ్రీనివాసులు వెంకట్ రెడ్డి శ్రీకాంత్ స్కూల్ అసిస్టెంట్లు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు శంకరమ్మ సువర్ణ ప్రశాంతి పాల్గొన్నారు.




# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 11**



రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే అత్యంత కీలకమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ-సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లిస్తామని, జూలై 28లోపు విధుల్లో చేరని వారి లైసెన్సులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. అలాగే వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ధరణి కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించాలని, తిరస్కరణలకు గల కారణాలను పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే భూ వివాదాలు గణనీయంగా తగ్గి భూ భారతి అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, రెండో విడతలో గుడిసెల్లో నివసించే అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిధులు విడుదలైనప్పటికీ పనులు ప్రారంభించని చోట బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ తదితరులు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# మాతా-శిశు ఆరోగ్య కేంద్రంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## సీపీఎం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 11**
సీపీఎం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాతా--శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, సహాయకులకు వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు వంటి కనీస సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆసుపత్రి ఆవరణలో పిచ్చిమొక్కలు పెరగడం, పాములు, తేళ్లు వార్డుల్లోకి రావడం, సిబ్బంది కొరత, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు కాకపోవడం, ల్యాబ్ నివేదికల జాప్యం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యం. అడివయ్య, జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం, కె. మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, జూలై 12, 2026

# ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇంజనీర్స్ డే

## -ఇంజనీర్స్ గణేష్, డి.ఎస్ కృష్ణ లను సన్మానించిన చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 11 :**
తెలంగాణ ఇంజనీర్స్ డే సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖ ఎస్.వి ఇంజనీర్స్, బిల్డర్స్ అధినేత ఇంజనీర్ గణేష్ వారి కుమారుడు ఇంజనీర్ డి.ఎస్ కృష్ణ లను ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జూలై 11న తెలంగాణ సాగునీటి రంగానికి, నిర్మాణాలకు విశేష సేవలందించిన ప్రముఖ ఇంజనీర్ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఇంజనీర్స్ డే ను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2014 లో ఈ రోజును తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డివిజన్ వ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగంలో సేవలందిస్తున్న ఇంజనీర్ గణేష్ వారి కుమారుడు ఇంజనీర్ డి.ఎస్ కృష్ణ లను ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. వీరు రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డి.ఎస్ వర్మ, ఈ.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, రాంచందర్, ఈరవత్రి సురేందర్, సైఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో మంచినీటి ట్యాంక్ మిషన్ భగీరథ నీరు వృథా

**కూలిపోయే ప్రమాదం**

**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆందోళన**



**నారాయణఖేడ్, కల్హేరు:**
కల్హేరు మండలంలోని బిబిపేట గ్రామంలో ఉన్న పాత మంచినీటి నిల్వ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. మిషన్ భగీరథ ద్వారా ట్యాంకులో నీటిని నింపుతున్నప్పటికీ, పలు చోట్ల నుంచి లీకేజీలు ఏర్పడి నీరు భారీగా వృథా అవుతోంది. దీంతో గ్రామస్తులకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా, ట్యాంకు శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం గ్రామస్తులను వెంటాడుతోంది. ట్యాంకు సమీపంలో ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నందున ఏ క్షణమైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్యాంకు చాలా ఏళ్ల క్రితం నిర్మించబడిందని, ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారిందని గ్రామస్థులు చెబుతున్నారు. ట్యాంకుకు వెంటనే మరమ్మతులు చేపట్టడం లేదా పూర్తిగా కూల్చివేసి కొత్త ట్యాంకును నిర్మించాలని వారు అధికారులను కోరుతున్నారు. గ్రామంలో నీటి వృథాను నివారించడంతో పాటు ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్హులెవరూ ఓటు కోల్పోవద్దు- 'సర్'ప్రక్రియపై నిర్లక్ష్యం వీడాలి:తహసీల్దార్



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 11**
ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ--2026 (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న'సర్' ప్రక్రియను చిన్నంబావి తహసీల్దార్ కే శ్రీనివాస్ ఆర్ ఐ కురుమూర్తి తో కలిసి శనివారం మండలంలోని పెద్దమారూర్, అయ్యవారిపల్లి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోల పనితీరును పరిశీలించారు. అనంతరం బీఎల్‌వోలు, బీఎల్ఏలతో మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేసి, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం తమ స్వగ్రామంలో అందుబాటులో లేని వారు, ఇటీవల నివాసం మార్చుకున్న కుటుంబాలు, ఓటరు జాబితాలో పేరు లేదని భావిస్తున్న అర్హులైన ఓటర్లందరికీ ఈ అవకాశంపై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాంటి వారిని గుర్తించి, పూర్తి వివరాలతో ఆన్‌లైన్ ఎన్యుమరేషన్ నిర్వహించి, ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'సర్' ప్రక్రియపై ప్రజలు నిర్లక్ష్యం వీడి అవగాహనతో ముందుకు రావాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే ఆన్‌లైన్ ఎన్యుమరేషన్‌లో భాగస్వాములై తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటివరకు నమోదైన వివరాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కురుమూర్తి, జీపీఓలు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (NDD) కార్యక్రమం సోమవారం

**పిట్లం, జూలై 11:**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ సోమవారం పిట్లం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కేజీబీవీలు, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు సీహెచ్‌సీ పిట్లం వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ఆధ్వర్యంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు అల్బెండాజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పోషకాహార లోపాలు తగ్గుతాయని వైద్య అధికారులు తెలిపారు. మండలంలోని తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని అల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

**-భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం - -మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి**

**-రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 60 చెల్లింపు - -సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి**

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి - ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందించాలి**

**రీ-సర్వే, ఇందిరమ్మ ఇండ్లు, సాదా బైనామా దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌళిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీ-సర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్వే అనంతరం నోటీసులు జారీ చేస్తుండగా ఇప్పటివరకు కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్. జూలై 11(మీడియా టుడే ప్రతినిధి):-**
ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కొత్తకోట, మదనాపురం, అడ్డాకల్, మూసాపేట్ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తకోట, మదనాపురం మండలాలలోనీ గోవిందహళ్లి, దంతనూరు గ్రామాలు, అడ్డాకల్ మండలంలోని కందూరు గ్రామం, మూసాపేట్ మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ నమోదు ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు స్వీకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోపు తప్పనిసరిగా ఆన్‌లైన్లో అప్లోడ్ చేసి డిజిటైజేషన్ ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే, ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ సంబంధిత బి.ఎల్.ఓ లని సంప్రదించి ఫారాలను సమర్పిం చాలని ఆయన కోరారు. ఫారాలు సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉన్నందున , అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని బి.ఎల్.ఓ లకు సమర్పించాలని సూచించారు. తనిఖీలో భాగంగా



ఆయా మండలాల తహసీల్దార్లు, బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓలు, గ్రామ సర్పంచులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# షాబాద్ బాధితులను పరామర్శించనివ్వకుండా అడ్డుకోవడం దారుణం

## మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 11**
రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన దారుణ ఘటనలో బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఆమె, షాబాద్ ఘటన రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హోంశాఖ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యులు ముందుగానే ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని, నిందితుడిపై గతంలో పోక్సో కేసు నమోదైనా స్టేషన్ బెయిల్ ఇవ్వడం పోలీసుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో నేరాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి ఇప్పటివరకు సమీక్ష నిర్వహించకపోవడం ఆందోళన కరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ ఉన్న నేపథ్యంలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే సమర్థుడైన హోంమంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని ఆమె విమర్శించారు. బాధితులను పరామర్శించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతిపక్షాలను అడ్డుకోవడంపై కాకుండా రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలను అరికట్టడంపై దృష్టి పెట్టాలని, షాబాద్ ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పిట్లంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహణ



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 11:**
జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార కూడా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, రాబోయే కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జంబి హనుమాన్ ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా జూలై 11 : ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్ థోండి రమణ, మాట్లాడుతూ భక్తుల సంఖ్య పెరగడం చాలా ఆనందంగా ఉందని దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించేవారు అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు. భక్తులు తమ యొక్క పేర్లను ఆలయ కమిటీ సభ్యులను సంప్రదిస్తే వారి యొక్క కుటుంబ సభ్యులతో జంబి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును, ప్రతి శనివారం పూజా కార్యక్రమం అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్ థోండి రమణ, నూతల నారాయణరెడ్డి, జంగిడి భోజన్న, చిట్యాల నవీన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రంగు ముత్యం రాజుకు ఊట్కూరు లో ఘనంగా సన్మానం

సూర్యాపేట జులై 11
మీడియా టుడే, ప్రతినిధి:



ఇటీవల ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యా లయం నుండి ఉద్యా నవ నం, దైవత్వం, ఆధ్యాత్మి కత మరియు సామాజిక సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్.రంగు ముత్యం రాజు స్వాతి దంపతులకు శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో చిన్న నాటి మిత్రులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు శాలువా, పుష్ప గుచ్చాలతో సన్మానించి మెమెంటోలు బహుకరించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న నాటి నుండి ఆధ్యాత్మికత, సామాజిక సేవకార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందేవారని అన్నారు. గ్రామంలోని అందరిని కలుపుకొని పోతు పలు సేవా కార్యక్రమంలు ఎలా నిర్వహించాలో తెలిపేవారని అదే స్ఫూర్తితో సూర్యాపేట పట్టణం లో ఆధ్యాత్మిక, సేవా, కార్యక్రమాలు నిర్వహిస్తూ గౌరవ డాక్టరేట్ పొందడం మా గ్రామానికి గర్వ కారణం అని అన్నారు..ఈ కార్యక్రమం లోఉపసర్పంచ్ రంగు రాములు,కప్పల పార్థసారధి, కే నరసింహ చారి, శీలం కనకయ్య, ఎంపల్ల బిష్మా రెడ్డి, గుండ్ల శ్రీనివాస్, భూపతి సత్యనారాయణ, బ్రహ్మ చారి, కప్పల వెంకన్న, అయితగాని యాదగిరి, చంద్ర శేఖర్, అన్నెబోయన సైదులు, శీలం శ్రీను, రంగు జానయ్య, వీరయ్య, బిక్షంతో పూరి జగన్నాథం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడం బిఎల్వోల బాధ్యత

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జూలై 11
ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడం బిఎల్ఓ ల బాధ్యతని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.శనివారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్ ఎన్ఎస్సీ నగర్ లో ఏర్పాటుచేసిన ఎన్యూమేరషన్స్ సెంటర్లలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను కీసర ఆర్డీవో వెంకటరెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారాల ప్రక్రియను వేగవంతం చేయాలని, స్వీకరించిన ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఫారాలు పూరించడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బి ఎల్ వో లదేనని స్పష్టం చేశారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బి ఎల్ వో లు ఓటర్లకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎమ్మార్వో చంద్రశేఖర్, ఏఈఆర్వోలు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## జెసీబీ సహాయంతో డ్రైనేజీలో పేరుకు పోయిన చెత్తను తీయడానికి సిసి నిర్మాణాన్ని తొలగించే పనిని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్

మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని బస్టాండ్ దగ్గర వేణు కాంప్లెక్స్ పక్కన సుభాష్ నగర్ కాలనీలోకి వెళ్లే రోడ్డు గుంతలు పడి వాహనదారులకు,ప్రజలకుచాలా రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ దృష్టి తీసుకురాగా,వారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో శనివారం రోజు అక్కడ సిసి రోడ్డు ర్యాంపు నిర్మాణం కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అలాగే సుభాష్ నగర్ కాలనీలోని ప్రభాకర్ హాస్పిటల్ పక్కన సిసి రోడ్డు నిర్మాణం గుంతలు పడి ప్రజలు, పేషెంట్లు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎ రైల్వే స్టేషన్ సమీపంలో పాత విఆర్ కాలేజ్ సమీపంలో డ్రైనేజీ కాల్వలో చెత్త చెదారాలు పేరుకుని పోయి మురికి నీరు వెళ్లే విషయంలో ఇబ్బంది ఏర్పడగా డ్రైనేజీపై ఉన్న సీసీ నిర్మాణాన్ని జెసిబి సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, మల్లెల సరిత శ్రీకాంత్,జూకంటి సంపత్, జట్ట నీరజ సిద్ధులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతకింది మురళి,శమంతక రెడ్డి,ఆలేరు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఇజాజ్,డాక్టర్ ప్రభాకర్,తమ్ముడి పద్మారావు, యాట పద్మ,కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాముడు హుండిచోరి పై రామ భక్తుడు హనుమంతరావు మౌన పోరాట దీక్ష

**రామోజీపేట రామాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి .హనుమంతరావు మౌన దీక్ష.**

**ఓట్ చోరీ..నోట్ చోరీ...హుండీ చోరీ అంటూ సంచలన వ్యాఖ్యలు..**

**భద్రాచలం, జంతర్ మంతర్ వద్ద కూడా మౌన దీక్షలు.. చేస్తాం - సిబిఐ విచారణకు డిమాండ్**



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , జూలై 11
అయోధ్య రామాలయంలో హుండీ చోరీ విషయం భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని కేంద్రం తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రామోజీ పేట హనుమాన్ దేవాలయం వద్ద మౌన పోరాట దీక్షను చేపట్టారు. 35 నిమిషాల మౌన దీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది రాజకీయాల కోసం చేసే దీక్ష కాదని రాముడి కోసం శ్రీ రామ భక్తుడు హనుమంతుడు చేస్తున్న నిరసన దీక్ష అని వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా రాముడి హుండీ చోరి విషయంలో భక్తుడిగా చేస్తున్న మౌన పోరాట దీక్ష అని అన్నారు. ప్రజల బాగుకోసం వనవాసం చేసిన రాముడి సంబంధించిన ఆస్తులకే రక్షణ లేకపోవడం భక్తుడిగా బాధ కలిగించిందని అన్నారు. తిరుపతి లాంటి ఆలయాలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి భక్తులు వస్తారని ప్రతి పైసాకు అక్కడ లెక్క ఉంటుందని తెలిపారు. అయోధ్య రామాలయం హుండీ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి లెక్కలు లేకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు. వెండి బంగారు ఇటుకల తో పాటు భక్తులు కానుకల రూపంలో అందించిన విరాళాలపై భక్తులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. వందల కోట్లలో హుండీ డబ్బులు మాయమైన మౌనం వహించడం ప్రధాని మోడీ అమిత్ షా, యోగి మౌనం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తామేహిందువులం అంటూ చెప్పుకుంటున్న విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాముడికి భక్తులు ఇచ్చిన విరాళాలు మాయమైన ప్రశ్నించక మౌనం వహించడంపై మండిపడ్డారు. బి.జె.పి ఆఖరికి ఓట్ చోరీ నోట్ చోరీ నుంచి హుండీ చోరీ దాకా వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉండే సీట్ కాకుండా హుండీ చోరీపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వీలున్నచోట రాష్ట్రవ్యాప్తంగా భక్తులు ప్రతి ఆలయంలో కనీసం 10 నిమిషాలైనా మౌన దీక్షలు చేసి తమ నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. తాను త్వరలో భద్రాచలం రాముని గుడిలో మౌన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 20న దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కూడా మౌన దీక్షలు చేస్తాని స్పష్టం చేశారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో భక్తుడిగా తాను కూడా అయోధ్య రామాలయానికి విరాళాలు ఇచ్చానాని గుర్తు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న హుండీ చోరీ విషయంలో నిష్పక్షపాతంగా కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానకొం దూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాం




సూర్యాపేట జిల్లా మీడియా టుడే, ప్రతినిధి:
ఇప్పటివరకు 11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు జరిగాయిప్రతి గ్రామానికి ఇజ బస్సులు నడపాలనేది ప్రభుత్వ లక్ష్యం- రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో 3.52కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, 35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చామని అన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.తదుపరి ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు, మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్‌నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత పట్టణ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ ఫైర్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ -వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండా రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో నేను నా కన్ను కోల్పోయాను.గతంలోనూ సీఎం రేవంత్ ఇలాగే కించపరిచారుహామీలను నెరవేర్చేందుకు మీకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చిందిముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారునాకు ఉన్న ఒక్క కన్ను తోనే ఎంత గొప్పగా పని చేశానో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసు మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారు.నా మీద సీఎం, మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకుంటారు.విషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారు.సీతారామ ప్రాజెక్టు కోసం కృషి చేశాను.. వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదు.ఇచ్చిన హామీలు అమలు చేయక డొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు.రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదు.మీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను పకడ్బందీగా సమీక్షించా,ఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవం.. నీరు వదలకుండా రైతులను నిండాముంచుతున్నారు కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రితుమ్మలచెప్పుకుంటున్నారు సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశాం మీరు ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదుమీరు నెత్తిన చల్లుకుని నీళ్లు కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనే,గోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదు. కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారు.నీళ్లు దిగువకు పోతుంటే ఏపీ లో పట్టిసీమ ద్వారా చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారు.రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదు, అని సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభలో పువ్వాడపై చేసిన కామెంట్స్ పట్ల ఫైరయ్యారు.

## మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జేరిపోతుల జహంగీర్, జాలిగం శ్రీకాంత్‌లు

మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జేరిపోతుల జహంగీర్, జాలిగం శ్రీకాంత్, తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కుపల్లి నర్సింహులు ఆలేరు నియోజకవర్గం నుండి 5 సార్లు (1983, 1985, 1989, 1994, 1999) తుంగతుర్తి నియోజకవర్గం నుండి 1 సారి (2009) గెలుపొందారు. వారు ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా దశాబ్దాల పాటు నిరంతరం ప్రజాసేవలోనే గడుపుతూ, ప్రజాదరణే శ్వాసగా బతికిన ప్రజా నాయకుడు. మాజీ మంత్రి,పెద్దలు మోత్కుపల్లి నరసింహులు నాయకత్వంలో మీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజలపై మీకున్న నిరుపమానమైన ప్రేమ మరిన్ని తరాలకు ఆదర్శం కావాలని ఆశిస్తూ... మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## ఇందిరా నగర్ అంగన్వాడీ సెంటర్లో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం

మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని ఇందిరా నగర్ అంగన్వాడి సెంటర్లో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎ మేల్ సిహెచ్ సత్యానందం ఎంపీహెచ్ఏ ఎఫ్ పి. మమత,ఆశావర్కర్లు కె. భాగ్యమ్మ,కె.పద్మ,ఏడబ్ల్యుసి టీచర్ వి.నాగమ్మ,నీడ్ ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, గర్భిణీ స్త్రీలు,బాలింతలు,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాట్సప్‌లోనే అన్ని సర్టిఫికేట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. ఎలాగంటే

మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:



వాట్సప్‌లోనే అన్ని సర్టిఫికేట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. ఎలాగంటే? టెక్నాలజీ యుగంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,రైల్వే, బ్యాంకులు,ఇతర సంస్థలు వాట్సాప్ ఆధారిత సేవలను అందుబాటులోకి తెచ్చాయి.దీని ద్వారా ప్రజలు తమ గుర్తింపు ధృవీకరణ పత్రాలు,మార్క్ షీట్లను మైగవ్ హెల్ప్ డెస్క్ (9013151515)ద్వారా పొందవచ్చు.ఇండియన్ రైల్వే ప్రయాణికులకు ఆహారం (70420 62070),కిరాణా సామగ్రి(8881199119)ఆర్డర్ చేసే సదుపాయాన్ని కల్పించింది. ఎస్బీఐ(90226 90226) మరియు ఐసిఐసీఐ బ్యాంక్ (86400 86400)వంటివి వాట్సప్ ద్వారా బ్యాంక్ బ్యాలెన్స్,మినీ స్టేట్‌మెంట్ వంటి సేవలను అందిస్తున్నాయి. అంతేకాకుండా,ఇండేన్ గ్యాస్ (75888 88824),హెచ్పీ గ్యాస్ (92222 01122),భారత్ గ్యాస్ (18002 24344) నంబర్ల ద్వారా గ్యాస్ సిలిండర్లను కూడా సులభంగా బుక్ చేసుకోవచ్చు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలి : నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి

మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రం నుంచి ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి బస్సు సౌకర్యం లేక సోమారం, బొందుగుల, లక్ష్మక్కపల్లి, పారుపల్లి, గోధుమకుంట గ్రామాల విద్యార్థులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ అతి సమీపంలో ఉండే ఈ గ్రామాలకు సరైన రోడ్డు లేక గుంతలు పడి కంకర తేలి అధ్వాన్నంగా మారాయి. దీనితో ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకుండా పోయింది. దీనితో సరిమైన రవాణా వ్యవస్థ లేక విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజాపేట రెవెన్యూ మండలానికి ఆలేరు ఏరియా ఆస్పత్రికి, కళాశాలకు వెళ్లడానికి రోజు విద్యార్థులు, ప్రజలు నానా కష్టాలు పడుతున్నారు.ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడపాలిసి వస్తుందని, ఇప్పటికైనా ఈ విషయంపై వెంటనే ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరియు సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేసి బస్సు సౌకర్యం కల్పించాలని రోడ్డు మరియు బస్సు సాధన సమితి సభ్యులు నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి కోరారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థులు సకాలంలో కళాశాలకు వెళ్లలేక చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు చేసి బస్సు సౌకర్యం కల్పించాలని రాజేశ్వర్ రెడ్డి కోరారు.

## ఇటీవల మృతి చెందిన గంధమల్ల పాండు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ

మీడియా టుడే,
జూలై11/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం కాటెపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు లారీ ప్రమాదంలో మృతి చెందిన గంధమల్ల పాండు కుటుంబానికి కాటెపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపి ఆర్థిక సహాయంగా 12,500 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానుగంటి కొమురయ్య ,గ్రామ మాజీ సర్పంచ్ మంత్రి రాజు,మాజీ ఎంపీటీసీ ఏనుగు నాగిరెడ్డి , యూత్ విభాగం అధ్యక్షులు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్ , నాయకులు ఏనుగు బాలకృష్ణ రెడ్డి , మంత్రి దేవులు,మంత్రి ఉప్పలయ్య , సుధగాని శ్రీనివాస్ గౌడ్, మంత్రి రాజమల్లు, గంధమల్ల నర్సయ్య,గంధమల్ల చంద్రయ్య ,యూత్ నాయకులు గంధమల్ల మల్లేష్ ,గంధమల్ల సుమన్ ,కొమ్ము నరేష్,మల్లెల శ్రీకాంత్,మరియా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి రైతాంగానికి సాగు నీరు అందించాలి

### బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి చెరువులను నింపి సాగునీరు అందించాలి


మీడియా టుడే,
జూలై11/ఆలేరు ఆర్సీ:




బునాదిగాని కాలువ వెడల్పు మరియు కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ఆయా గ్రామాలలోని చెరువులను నింపి రైతులకు సాగునీరు ఇబ్బందిని తీర్చాలని సూచించారు.శనివారం రోజు సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వర్షాలు లేక రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న ఈ పరిస్థితులలో తక్షణం బునాదిగాని కాలువ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులందరికి సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు. కాలువ నిర్మాణంలో భూములను కోల్పోతున్న రైతులకు ప్రస్తుతం మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నీటి పారుదల శాఖ ద్వారా ప్రభుత్వం రూ. 266.65 కోట్లను మంజూరు చేసినా ఎందుకు పనులు పూర్తి కావటం లేవని అధికారులను ప్రశ్నించారు. దాదాపు 20 ఏళ్లకు పైగా అసంపూర్తిగా ఉన్న ఈ కాలువ పనులు పూర్తయితే బీబీనగర్, భువనగిరి,వలిగొండ,ఆత్మకూరు (ఎం),మోత్కూరు,అడ్డగూడూరు మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, వేలాదిమందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకొని పనులను పూర్తి చేయాలని అన్నారు. బస్వాపురం ప్రాజెక్టులో ఉన్న నీటిని వెంటనే విడుదల చేసి మండలంతో పాటు వివిధ మండలాల్లోని చెరువులను నింపడం వల్ల రైతులకు సాగునీరు ఇబ్బంది తీరుతుందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకొని తక్షణం నీటి విడుదలకు తగు చర్యలు చేపట్టాలని నర్సింహ సూచించారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్ , మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి , కళ్లెం లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద రెడ్డి విద్యార్థులకు ఉచిత శిక్షణ

మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ప్రతి ఒక్క విద్యార్థికి ఉంటుంది అయితే ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే కొంత సమయంతో కూడుకున్నపని ఈ సమయంలో ఆర్థిక భారం అనేది ప్రధానమైన అడ్డంకి ఈ క్రమంలో ప్రభుత్వం తరఫున ఇతర కులాల వారికి వివిధ రూపాలలో ఆర్థిక సహాయం అందుతున్నది. కానీ అగ్రకులం అనే ఒక్క కారణంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చేయూతనివ్వాలనే ఎలాంటి పథకం ద్వారా ఆర్థిక సాయం అందకపోవడం వలన వారు ఆర్థికంగా భారం మోయలేక ఎంతో ప్రతిభ ఉండి కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే కల కలగానే మిగిలిపోతుందని ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు నిరుత్సాహపడుతున్న తరుణంలో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని దృఢ నిశ్చయంతో రెడ్డి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ ట్రస్ట్ ద్వారా రానున్న రోజుల్లో ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ పడుతుంది అన్న తరుణంలో వారికి ఉచిత శిక్షణ వసతిగృహం గ్రౌండ్ ప్రాక్టీస్ ఇవ్వాలని మొదటి బ్యాచ్ గా 35 మంది రెండో బ్యాచ్ గా 36 మందికి రెడ్డి జాగృతి ట్రస్టు ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నాం అని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి అన్నారు.వారిని సంప్రదించడానికి సేల్ నెంబర్:9533099999,మరియు వాట్సప్ నెంబర్:9290906777ద్వారా సంప్రదించవచ్చును.

## సిసి రోడ్డు ర్యాంపు నిర్మాణం కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్

మీడియా టుడే,
జూలై11/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం మహాలక్ష్మి రైస్ మిల్లుకు వెళ్లే దారిలో మరియు రైల్వే స్టేషన్ నుంచి కాటమయ్య నగర్ కాలనీలోకి వెళ్లే దారిలో మరియు మెయిన్ రోడ్డు నుంచి శివాలయం వెళ్లే దారిలో సిసి రోడ్డు గుంతలు పడి వాహనదారులకు ,ప్రజలకు చాలా రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ దృష్టికి తీసుకురాగా, వారు శనివారం రోజు మూడు చోట్ల సిసి రోడ్డు ర్యాంపు నిర్మాణం కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



మానకొండూర్. ( మీడియా టుడే) జూలై 11.
మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా పల్లె మీది చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి గారు మరియు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాపాక ప్రవీణ్ గారు హాజరై మాట్లాడుతూ.కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. బండి సంజయ్ కుమార్ సారథ్యంలో రాబోయేది తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కారే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కెల్లేడు సర్పంచ్ ఆడెపు విజయ్, ఉపసర్పంచ్ డోర్ల సతీష్, ఓ బి సి మోర్చా రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, సీనియర్ నాయకులు బొంగోని శ్రీనివాస్ గౌడ్, కత్తి ప్రభాకర్, బొల్ల శ్రీరాములు, మార్కొండ రమేష్ పటేల్ ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, అరెల్లి శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్,ఎదులాపురం అశ్విన్ తేజ, కార్యదర్శిలు కొల శ్రీనివాస్, గాడిచర్ల భూమయ్య, రావుల తిరుపతి, గడ్డి శ్రీకాంత్, పూసల శ్రీనివాస్, కొండ్రా సురేష్ చామంతల నరేందర్ అవినాష్, మడ్డి రాకేష్, బండారి హరీష్, మాదాసు కుమార్, మంద శ్రీనివాస్, అన్వేష్, వైద వైధిక్, కత్తి వెంకన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలి**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష - హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 11

రాష్ట్రంలో భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూముల రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలువురు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. రీ సర్వే పురోగతి, ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆయా జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాల పై ఆరా తీశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించామని తెలిపారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వే విధులకు ముందుకు రాని లైసెన్స్ సర్వేయర్లకు సమాచారం చేరవేసి.. ముందుకు రాని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, మట్టి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోగా రెసిడెన్షియల్ బాలికలకు, 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలో భూముల రీ సర్వే షెడ్యూల్ ప్రకారం సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దానికి కావలసిన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని ఆదేశించారు. నక్ష సర్వే గడువులోగా పూర్తి చేయాలని, దాని సిబ్బందిని సైతం భూముల రీ సర్వే లో వినియోగించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సర్వే ఏడీ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆత్మకూర్(ఎం)మండల పిఎసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**


**పిఎసీఎస్ చైర్మన్ గా యాస లక్ష్మారెడ్డి**



మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసీఎస్)నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల పిఎసీఎస్ చైర్మన్‌గా యాస లక్ష్మారెడ్డి,ఆయనతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు, సహకార సేవలు పారదర్శకంగా అందించి పిఎసీఎస్ లను మరింత బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరవేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,పిఎసీఎస్ సభ్యులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ములుగులో ఘనంగా 'స్పోర్ట్స్ ఆన్ వీల్స్' కార్యక్రమం

### జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్



ములుగుజిల్లా జూలై11(మీడియా టుడే)
హైదరాబాద్ టీజీ శాట్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ వినూత్న శిక్షణా శిబిరం జరిగింది.ఈ కార్యక్రమానికి టీజీ శాట్ కోచ్‌లు శ్రీనివాస్, సైదులు, కుమార్ బాబు మరియు ఫిసియోథెరపిస్ట్ రాకేష్ శిఖానా నేతృత్వం వహించారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, సమన్వయం, చురుకుదనం పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ సాగింది. ఇందులో భాగంగా క్రీడాకారులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ లాడర్ డ్రిల్స్, ఫిట్‌నెస్ వ్యాయామాలు, అథ్లెటిక్స్‌కు సంబంధించిన ప్రాథమికాంశాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారిని భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యమని కోచ్‌లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడా శాఖ అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి, గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి వినూత్న శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, స్థానిక విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తామని వెల్లడించారు.ఈ విశేష క్రీడా కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాలుగూరి వేణు, జిల్లా పీడీలు మల్లయ్య, మదన్ మోహన్, లవణీక, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట రెడ్డి, ఆదినారాయణ, స్థానిక కోచ్‌లు సతీష్, శ్రీరామ్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన




శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 11

శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి శ్రీమతి సంజన గోగేట్ తన ప్రదర్శనలో తోడి సొరకట్టు, భజరే మానస, తుమక చలత భజన, తిల్లాన , అన్నమాచార్య కృతి అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శన లో భాగంగా శ్రీ సాయినాథ్ ఆధ్వర్యం లో భారతీయ కళాక్షేత్రం గురువు శ్రీ శ్రీనివాస్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో తాండవ నృత్య కారి, మండూక శబ్దం, అదిచూడరే , జతిస్వరం, జానపద నృత్యం, భామాకలాపం, హనుమాన్ చాలీసా, అయిగిరి నందిని, దశావతారం, నమో నారాయణ , మంగళం అంశాలను తేజశ్రీ, శిరీష, ప్రణీత, గీతామృత, కుముద, సమన్విత, ఐశ్వర్య, శాన్వి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ములుగులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ములుగు జూలై11( మీడియా టుడే)



రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సిఎంఆర్ ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు.మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామానికి చెందిన సముద్రాల వీరన్న మరియు ఈర్ల గీతలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈ సందర్భంగా అప్పగించారు. పేద ప్రజల ఆరోగ్య, ఆర్థిక అవసరాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఆసరాగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మున్సిపాలిటీ కౌన్సిలర్ కేశెట్టి నవీన్, ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న, బండారుపల్లి మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్, పొట్లాపూర్ మాజీ సర్పంచ్ అంకిరెడ్డి, పార్టీ నాయకులు విజయ్ యాదవ్, యూత్ నాయకులు ప్రభు, సందీప్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మ దిన వేడుకలు

### రామాజిపేట శ్రీ సీతారాముల దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### మండల కేంద్రము బస్తాడ్ ప్రాంగణంలో కేక్ కటింగ్





ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 11

శనివారం రోజు ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని రామాజీపేట గ్రామంలో . శ్రీ సీతారాముల దేవస్థానంలో బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో నిరంతరం ప్రజా సేవలు కొనసాగాలని ప్రత్యేక పూజలు మరియు అర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు, పాల్గొన్నారు

## బిఎల్ఏ సూపర్వైజర్లుకు సర్ ప్రక్రియ పైన దిశా నిర్దేశం



నిజామాబాదు జులై 11 (మీడియా టుడే ప్రతినిధి):

నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీ లు, బిఎల్ఏ సూపర్ట?వైసర్ల కు సర్ ప్రక్రియ పైన దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, సర్ అర్బన్ కో ఆర్డినేటర్ ఆకుల లలిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతు జిల్లాలో కొనసాగుతున్న సర్(ఎఆతీ) ప్రక్రియ అర్బన్ లో పూర్తిస్థాయిలో అయ్యే విధంగా చూడాలి ఎందుకంటే పీసీసీ అధ్యక్షుని సొంత నియోజకవర్గం కావున కష్టపడి పనిచేయాలి. డివిజన్ లకు మెంటర్ లను నియమించారు .డివిజన్ లో ఒక ప్లేస్ లో పార్టీ నాయకులు అందరు కూర్చొను ఓటర్లకు ఫార్మ్ నింపడం లో సహాయపడాలి. క్యాంపు లు నిర్వహించాలి. ప్రతి డివిజన్ లో ఇంటింటికి వెళ్లి ఫార్మ్ తీస్కొని నింపడానికి వాలెంటర్లను నియమించుకోవాలి, కాంటెస్టేడ్ కార్పొరేటర్లు, కార్పొరేటర్లు, బిఎల్ఏ సూపర్వైజర్లు తమ తమ డివిజన్ లలో వాలంటీర్లను ఈ ప్రక్రియ కొరకు నియమించుకొని పని చేయాలి,ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు సహాయపడాలి..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రత్నాకర్,జావీద్ అక్రమ్, అర్బన్ కో ఆర్డినేటర్ అబ్దుల్ వహీద్, డిసిసి ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్, డిసిసి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విజయ్ పాల్ రెడ్డి, సలీం, కోశాధికారి సకినాల శివ,కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు,బిఎల్ఏ సూపర్ట?వైసర్లు పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా 'స్పోర్ట్స్ ఆన్ వీల్స్' కార్యక్రమం

### జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్



ములుగుజిల్లా జూలై11(మీడియా టుడే)

హైదరాబాద్ టీజీ శాట్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ వినూత్న శిక్షణా శిబిరం జరిగింది.ఈ కార్యక్రమానికి టీజీ శాట్ కోచ్‌లు శ్రీనివాస్, సైదులు, కుమార్ బాబు మరియు ఫిసియోథెరపిస్ట్ రాకేష్ శిఖానా నేతృత్వం వహించారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, సమన్వయం, చురుకుదనం పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ సాగింది. ఇందులో భాగంగా క్రీడాకారులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ లాడర్ డ్రిల్స్, ఫిట్‌నెస్ వ్యాయామాలు, అథ్లెటిక్స్‌కు సంబంధించిన ప్రాథమికాంశాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారిని భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యమని కోచ్‌లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడా శాఖ అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి, గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి వినూత్న శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, స్థానిక విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తామని వెల్లడించారు.ఈ విశేష క్రీడా కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాలుగూరి వేణు, జిల్లా పీడీలు మల్లయ్య, మదన్ మోహన్, లవణీక, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట రెడ్డి, ఆదినారాయణ, స్థానిక కోచ్‌లు సతీష్, శ్రీరామ్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

## ఏటూరునాగారంలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

ములుగు జిల్లా ఏటూరునాగారం జులై11( మీడియా టుడే)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించాయి. బీజేపీ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలుతినిపించుకుంటూశుభాకాంక్షలు̄ెలుపు̄ున్నారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. దేశ సేవలో, పార్టీ బలోపేతంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కేరళ ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కర్ణ సంపత్, కందడి ఎలంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని వారు కొనియాడారు .కార్క్రమంలో మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి, దుర్గం దుర్గారావు, అటిక నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్, మండల నాయకులు



ఎర్నవడ్ల జగన్, నరాల రవి, బొల్లె శ్రీను, గడ్డం శ్రీధర్, బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ, మండల యువ నాయకులు దుర్గం శ్రావణ్, కొండగొర్ల రాంబాబు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గురువులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలి



నిజామాబాదు జులై 11 (మీడియా టుడే ప్రతినిధి):

జీవన పయనంలో ప్రతి వ్యక్తికి గురువులు ఉంటారని, వారిని ఆదర్శంగా న్యాయవాద వృత్తిలో ఎదగాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు శివ మంగల్ సింగ్, మదన్ లాల్ గుప్తా అన్నారు. గురుపూర్ణిమ వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్ జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి కృష్ణానంద్, రాజ్ కుమార్ సుబేధార్ జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రతినిధులు బృందం కలిసి సీనియర్ న్యాయవాదులు శివ మంగళ్ సింగ్, మదన్ లాల్ గుప్తా లను వారివారి నివాసాలలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా తో ఘనంగా సత్కరించిన సమయంలో వారు మాట్లాడారు. నిరంతర అధ్యయనం, లేటెస్ట్ సుప్రీంకోర్టు, హైకోర్టు ల తీర్పులను వంటబట్టిచ్చుకోవాలని పేర్కొన్నారు. న్యాయవాదుల ముందుకు వచ్చే ప్రతికేసు ఫైల్ ను క్షుణంగా చదివి, డ్రాఫ్టింగ్ చేసుకోవాలని తెలిపారు. పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో గత 60 సంవత్సరాలుగా సీనియర్ న్యాయవాదులు సేవలందించడం అభినందనీయమని , గురువు లేనిదే జ్ఞానం లేదు , మన అజ్ఞానాన్ని పోగొట్టి మంచి మార్గాన్ని చూపించేవారు గురువని, గురుపూర్ణిమ నేపథ్యంలో గురువులను స్మరించుకోవాలనే తలంపుతోనే సీనియర్ న్యాయవాదుల గౌరవించు కోవడం జరుగుతున్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి కృష్ణానంద్ సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబెదార్, సుదర్శన్ రెడ్డి పిల్లి శ్రీకాంత్, జయప్రకాశ్ లోయ, శరత్ చంద్ర, తదితరు న్యాయ వాదులు పాల్గొన్నారు

## మాతా శిశు ఆసుపత్రిలో శాశ్వత గైనకాలజిస్ట్ ను నియమించాలి

### బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష

మంథని జూలై 11 (మీడియా టుడే):

మంథని మాతా శిశు ఆస్పత్రిలో శాశ్వత గైనకాలజిస్టు్ను వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆస్పత్రి ఆవరణలో ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లోని మాతా శిశు ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా గైనకాలజిస్ట్ లేకపోవడం దురదృష్టకరమన్నారు .మాతా శిశు ఆసుపత్రిలో శాశ్వత గైనకాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడడంతో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత గైనకాలజిస్ట్ ను నియమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో బీఆర్ఎస్ మహిళ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గులాబీ కండువాలు ధరించి ఆస్పత్రి ఎదుట బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు అక్కడికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి




పెద్దపల్లి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ శ్రీధర్ తో నిరసనకారులను ఫోన్లో మాట్లాడించారు. త్వరలో మాత శిశు ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ నియమిస్తామని డిఎంహెచ్వో హామీ ఇవ్వడంతో టిఆర్ఎస్ మహిళా విభాగం తమ నిరసనను విరమించారు.

## భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార,

గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల కలెక్టర్లతో

### వీడియో కాన్ఫరెన్స్ లొ అధికారులను ఆదేశాలు.



మహబూబ్‌నగర్. జూలై 11, (మీడియా టుడే ప్రతినిధి):-

భూ భారతి చట్టం అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయం నుండి భూ రీ-సర్వే, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్,ఉన్నతాధికారులు పాల్గొనగా....మహబూబ్ నగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శు క్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు.ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంనే జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు.పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులతో మాట్లాడుతూ భూ రీ-సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏ.డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఓ ను సన్మానించిన టి యు టి ఎఫ్ నాయకులు



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 11:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తంగెళ్ళ సురేందర్ రెడ్డిని టి యు టి ఎఫ్ రామన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యా వ్యవస్థ బలోపేతం కావడంలో విద్యాశాఖకు,ఎం ఈ ఓకిటియుటిఎఫ్ పక్షాన పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వల్లమల భాస్కర్,ఉయ్యాల భిక్షమయ్య,పాల్వంచ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ కృతజ్ఞతలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

మీడియా టుడే ఖమ్మం ఆర్సీ




చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు ఆశీర్వాద సభను ఘనవిజయం చేసిన జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్, జిల్లా అధికార యంత్రాంగం, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగ సోదర సోదరీమణులకు, జిల్లాకాంగ్రెస్ నాయకులకు, బ్లాక్, మండల, పట్టణ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, సభ విజయవంతానికి సహకరించిన ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతు ఆశీర్వాద సభకు రైతులు,ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సభ నిర్వహణకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి సేవలు అభినందనీయమని కొనియాడారు. అలాగే సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులందరికీ నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## తల్లి ఒడిలోకి తిరిగిరాని తనయుడు అమరుడైన జవాన్

**-మాధారం పాఠశాలలో ఘనంగా శ్రద్ధాంజలి**

**-రెండు నిమిషాల మౌనంతో నివాళులర్పించిన - ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్థులు**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 11**

దేశ సరిహద్దుల్లో సేవలందించిన భారత ఆర్మీ జవాన్ మాడుగుల తిరుపతి మృతికి మాధారం గ్రామం కన్నీటి వీడ్కోలు పలికింది.మాధారం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సంతాప సభలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు కలిసి తిరుపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ మాడుగుల కృష్ణయ్య ఏకైక కుమారుడైన తిరుపతి గత రెండేళ్లుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ జూలై 6న మృతి చెందారు.దేశ రక్షణలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు బోల్గం నరేంద్ర గౌడ్, ఉపాధ్యాయులు శివకుమార్, కృష్ణ, మాధవరావు, కె. కృష్ణ, సాజిద్, శ్యామలయ్య, అప్పారావు, రాజు (ఆర్మీ), శివ (పోలీస్), అంజి (పోలీస్), భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాం దుర్ఘటనపై KLR దిగ్భ్రాంతి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 11 న్యూస్,**



వియత్నాం బోటు ప్రమాదంలో 15 మంది తెలుగు టూరిస్టులు దుర్మరణం చెందటంపై కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు, ఉన్నతాధికారులు వియత్నాం ఎంబసీ సహా అక్కడ టూరిస్టులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నారని ఖూ= చెప్పారు.ఆనందం, సంతోషంగా విదేశీ పర్యటనకు వెళ్లిన భారతీయుల కుటుంబాల్లో ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిందని కిచ్చెన్న ఆవేదన వ్యక్తం చేశారు.త్వరగా అక్కడ నుంచి తెలంగాణకు చెందిన 40 మంది టూరిస్టులను స్వరాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు లక్ష్మారెడ్డి.(వియత్నాంలో ఉన్న తెలుగు రాష్ట్రాల టూరిస్టులు సహా తెలంగాణ అధికారులతో ఖూ= ఫోన్లో మాట్లాడారు)

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం

**శ్రీలక్ష్మినరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా**

**అంకిత భావంతో పనిచేయాలని ఆకాంక్షించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు (పాలక మండలి) ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరింత మెరుగైన వసతులు,నాణ్యమైన సేవలు అందించే దిశగా నూతన పాలక మండలి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## GHMC సర్కిల్-16 పరిధిలోని 57, 61, 62 డివిజన్ల ప్రియమైన ఓటరు మహాశయులకు ముఖ్య విజ్ఞప్తి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 11 న్యూస్,**

SIR (Special Intensive Revision)* ఓటరు గణన పత్రం సమర్పణకు చివరి తేదీ: 24-07-2026 ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు 11-07-2026 (శనివారం) నాడు బడంగ్పేట్ మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్ అర్జున్ గారు ఆధ్వర్యంలో, దీూాలతో కలిసి పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన దీూా సెంటర్లను సందర్శించి, ఓటరు గణన పత్రం (SIR Form) యొక్క ప్రాధాన్యతను ఓటర్లకు వివరించారు.ఈ సందర్భంగా +నవీజ సర్కిల్-16 పరిధిలోని 57, 61, 62 డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల్లో దీూాలు అందుబాటులో ఉన్నారని, ప్రతి ఓటరు గత ఎన్నికల్లో ఓటు వేసిన అదే పోలింగ్ బూత్‌కు వెళ్లి, తమ ఓటర్ ఐడీ కార్డు చూపించి ఓటరు గణన పత్రాన్ని తీసుకుని, పూర్తిగా నింపి సంబంధిత దీూాకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఓటరు గణన పత్రం పూరించడంలో ఏవైనా సందేహాలు ఉంటే, సంబంధిత దీూాలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దీూా లు బొట్టు వెంకటేష్ గారు,గోపాల్ రెడ్డి గారు,గణేష్ గారు,శివ గారు,పవన్ కుమార్ గారుఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు ముఖ్య గమనిక: ఒకవేళ ఓటరు గణన పత్రాన్ని పూర్తి చేసి సమర్పించకపోతే, రానున్న కొత్త ఓటరు జాబితాలో మీ ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంది. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటరు గణన పత్రాన్ని పూర్తి చేసి, గడువు తేదీ 24-07-2026లోపు దీూాకు అందజేసి మీ ఓటు హక్కును పరిరక్షించుకోండి.

## పిట్లం మండలంలో PRTU TS సంఘ నిర్మాణానికి ఊపందించిన జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లంజూలై 11: PRTU TS సంఘ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్ పిట్లం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ),కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా PGCRT, CRT, రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించిన కుశాల్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయించే బాధ్యతను PRTU TS సంఘం తీసుకుందని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు కూడా కనీసం 10 శాతం వార్షిక వేతన పెంపు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల పని సమయాన్ని ఉదయం 7.30 గంటల నుంచి 9.30 గంటలకు మార్చేలా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఇప్పటికే మైనార్టీ, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల సమయాల్లో మార్పులు తీసుకురావడంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, PRTU TS రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి కృషి ఫలితంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షుల పిలుపు మేరకు మహాత్మా జ్యోతిబా పూలే, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు సామూహికంగా ా ాఖ యా సభ్యత్వాన్ని స్వీకరించినట్లు మండల శాఖ అధ్యక్షులు బన్సీలాల్, ప్రధాన కార్యదర్శి నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాందాస్, పిట్లం మండల శాఖ అధ్యక్షులు బన్సీలాల్, ప్రధాన కార్యదర్శి నారాయణ, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి



**కోదాడ, జూలై 11 (మీడియా టుడే)-:**

పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో విద్యార్థినుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు మరియు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే లక్ష్యంతో మోడల్ ఎన్నికల్లో ఎస్‌పీఎల్ సెలెక్షన్ విధానంను శనివారం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిర్వహించే సాధారణ ఎన్నికలను తలపించేలా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఓటరు జాబితా, రహస్య ఓటింగ్, ఓట్ల లెక్కింపు వంటి అన్ని ఎన్నికల ప్రక్రియలను విద్యార్థినులకు ప్రత్యక్షంగా చూపించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించారు.ఈ ఎన్నికల్లో 10వ తరగతి 'సి' సెక్షన్ విద్యార్థిని ఊహా వైజాత పాఠశాల స్కూల్ ప్యూపిల్ లీడర్ (ఎస్‌పీఎల్) -- హెడ్ గర్ల్గా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రతి తరగతి నుంచి ఫస్ట్ లీడర్, సెకండ్ లీడర్, క్లాస్ ప్యూపిల్ లీడర్ (సీపీఎల్)లను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి. సుశీలాబాయి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు విలువ, బాధ్యతాయుత నాయకత్వం, క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి మోడల్ ఎన్నికలు భవిష్యత్తులో బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని ఆమె తెలిపారు. ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగగా, ఎన్నికైన విద్యార్థి నాయకులను ప్రధానోపాధ్యాయురాలు అభినందించి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## లైసెన్స్ సర్వేర్లను తొరగా విధుల్లో కి తీసుకొని, గౌరవ వేతనం ప్రకటించాలి

**చిలుకూరు :-జూలై 11(మీడియా టుడే )**

రైతులకు మేలు చేయాలి అని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించుతామని తెలంగాణ ప్రభుత్వం భూభారతి యాక్ట్ 2025 తీసుకువచ్చింది దీనిలో భాగంగా రాష్ట్రంలో 10,500 మంది కి సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 6500 మంది కి లైసెన్సులను సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీద గా జారీ చేసి మండలాలను అలర్ట్ చేశారు కానీ వన్ ఇయర్ అవుతున్నా వర్క్ ఎలట్ చేకుండా జీతం లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి లైసెన్స్ సర్వేర్లను విధుల్లోకి తీసుకొని కమిషన్ విధానాన్ని రద్దు చేసి నెల వారి గౌరవ వేతనం 30000/- ప్రకటించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మా లైసెన్స్ సర్వేయర్ల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా న్యాయం చేసేలా చూడాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్ల వెంకట్ రెడ్డి జు॥. మీూా,సిపిఐ పార్టీ రాష్ట్ర , సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మీూజ గార్లను సూర్యాపేట జిల్లా లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోను సాహెబ్, జిల్లా ప్రెసిడెంట్ పసర బోయిన నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ అంజనపల్లి రవి,ట్రెజరర్ యశ్వంత్ వేడుకున్నారు



## పేరెంట్స్ కమిటీ గురుకుల పాఠశాల అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం

### పేరెంట్స్ కమిటీ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు - గురుకుల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి





**మీడియా టుడే ఎర్రుపాలెం:**

గురుకుల పాఠశాల తల్లిదండ్రులు భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో శనివారం నిర్వహించిన పేరెంట్స్ కమిటీ ఎన్నికలు విజయవంతంగా సాగాయని పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వి పరమేశ్వరి తెలిపారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పొట్ట పింజరి చిట్టిబాబు, వైస్ చైర్మన్ ముల్లంగి పూర్ణిమ, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. యాజమాన్యం నిబంధనలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కమిటీ అనేది పాఠశాల అభివృద్ధికి మార్గదర్శక శక్తిగా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను పాఠశాలతో కలిసి పంచుకునే గొప్ప వేదిక గా పేరెంట్స్ కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. దీనికి తల్లిదండ్రుల సహకారమే గురుకుల విజయానికి బలమైన పునాది. బాధ్యతాయుతమైన భాగస్వామ్యం విద్యాభివృద్ధి నిబద్ధతకు ప్రతీకగా ఈ ఎన్నికలు జరిపేమన్నారు. ఈ పక్రియలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నూతన కమిటీ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. యాజమాన్యం సమిష్టిగా పనిచేసినప్పుడే గురుకుల విద్య మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల విద్య నాణ్యతపెంపు, క్రమశిక్షణ నైతిక విలువలు, ఆరోగ్యం సంక్షేమం మౌలిక సదుపాయాల అభివృద్ధి, పాఠశాల ప్రగతికి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో బాధ్యతా యుతంగా భాగస్వామ్యం అవుతామని హామీఇచ్చారు. కమిటీ సభ్యులుగా సగ్గుర్తి ముత్యాలరావు, వేల్పుల సుధాకర్,గుడేటి జ్యోతి, ఇనపనూరి కళ్యాణి, ఇనపనూరి ఝాన్సీ, సంగెపు జ్యోతి,ఎస్ ద్వారక, వెంకటరత్నం, కోట జ్యోతి, కొమ్ము ఉదయశ్రీ,తిరుపతమ్మ, కందుకూరి రమ్య,పిల్లలమర్రి స్వాతి, నాగలక్ష్మి, చుక్క జ్యోతి ,పులి రాణి, మేరీలు ఎన్నికైనట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయునీయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కె.వి.ఆర్ మొబైల్స్ ఈవీ ఎలక్ట్రానిక్ స్కూటర్ లక్కీడ్రా కార్యక్రమంలో పాల్గొన్న -మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 11)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూలు ఎదురుగా వేంకటేశ్వర లాడ్జ్ కాంప్లెక్స్ నందు గల కె.వి.ఆర్ మొబైల్స్ ప్రో.కే.రవి ప్రకాష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవీ ఎలక్ట్రానిక్ బైక్ లక్కీ డ్రా కార్యక్రమంలో గద్వాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు కేవిఆర్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ సందర్భంగా తమ మొబైల్ షాప్ నందు కొనుగోలు చేసిన కస్టమర్ల నుంచి స్వీకరించిన టోకెన్ లను శనివారం నాడు డ్రా కార్యక్రమం నిర్వహించగా పలువురికి మొబైల్స్ పవర్ బ్యాంక్, ఎయిర్ బడ్స్, బ్లూత్,వాచ్ లను పది మంది కస్టమర్స్ గెలుచుకోగా ఎలక్ట్రానిక్ స్కూటీ విజేతగా మల్లాపురం తాండ గ్రామానికి చెందిన రైతు లాల్ నాయక్ కు గెలుచుకున్న కస్టమర్ కి చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి చేతుల మీదుగా బైక్ అందజేశారు అతిధులను రవి ప్రకాష్ కుటుంబ సభ్యులు శాలువ కప్పి పుష్పగుచ్చాం ఇచ్చి సన్మానించారు..ఈ కార్యక్రమంలో



జమ్మిచేడు జమ్ములమ్మ అమ్మవారి ఆలయ కమీటీ మాజీ చైర్మన్ సతీష్, గోవింద్, టిజి,రాజ్,మిమిక్రీ రాజు,ఆటో శ్రీను,అంజి యాదవ్, రాజ నర్సింహులు (చిరు) కస్టమర్స్,పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు..

# వైఎస్ఎన్ గార్డెన్లో మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు పుట్టినరోజు వేడుకలు

**మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజు ఆలేరు వైఎస్ఎన్ గార్డెన్లో ఘనంగా శాలువతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన ఆలేరు మున్సిపాలిటీ చైర్పర్సన్ బీజాని బాలమణి భాస్కర్,రెండో వార్డ్ కౌన్సిలర్ వానరాసి మరియమ్మ మార్క,తొమ్మిదో వార్డు పస్తం ఆంజనేయులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పిట్లంలో ఆర్ఎస్ఎస్ గురుపూజ ఉత్సవం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా**
**పిట్లంజూలై 11**



మండల కేంద్రంలోని ఆర్య వైశ్య భవనంలో శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గురుపూజ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త సంఘ సిద్ధాంతాలు, గురుపూజ ప్రాముఖ్యత, దేశసేవలో స్వయంసేవకుల పాత్రను వివరించారు. కార్యక్రమంలో సంఘ కార్యకర్తలు గురుదక్షిణ సమర్పించి, భారత మాతతో పాటు సంఘ ఆద్య సర్‌సంఘ్‌చాలక్ డా. కేశవ్ బాలిరామ్ హెడ్గేవార్, ద్వితీయ సర్‌సంఘ్‌చాలక్ శ్రీ మాధవ్ సదాశివ్ గోల్వాల్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యకర్తలు, స్వయంసేవకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 11 న్యూస్,**



సంY (SIR - Special Intensive Revision) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వేలో పాలుగోన్నా, TPCCలి ప్రచారకమిటీసభ్యులు సామిడి గోపాల్ లిరెడ్డిSIR )ప్రక్రియ లో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమం పోలింగ్ స్టేషన్ రత్న గ్రామర్ స్కూల్ బూత్ అశీ 214,215,216, లెనిన్ నగర్ ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో జరిగింది ఓటర్ గణన పత్రాన్ని పూరించడములో సందేహాలుఉంటే సంబదిత దీూా అందుబాటులో ఉండి నివృత్తి చేసుకోవాలని కోరారు కార్యక్రమం లో దీూా లు మరియు వరి కుప్పలు శివ, గడి వేముల కృష్ణ డేరింగుల గణేష్ ,వంశీ,లోకేష్ ల తో లిూజజ ప్రచారకమిటీసభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా కామ్రేడ్ దొడ్డ నారాయణరావు ప్రథమ వర్ధంతి

**చిలుకూరు :-జులై 11(మీడియా టుడే )**



సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు ప్రథమ వర్ధంతిని చిలుకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ నారాయణరావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం.. జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డ నారాయణరావు పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారని మహాసభ కార్యక్రమములో వాలంటీర్ గ పనిచేసిన దొడ్డ నారాయణరావు సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితుడై నిజాం వ్యతిరేక ఉద్యమం, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాముల గుండాలు కౌలు పేరుతో చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా ఉద్యమకారుడు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి. రాష్ట్ర కార్యదర్శి కోనంనేని సాంబశివరావు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బొమ్మగాని ప్రభాకర్ జాస్తి సుబ్బారావు రాష్ట్ర కార్యదర్శి గన్నా చంద్రశేఖర్ బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, దొడ్డ రమేష్, దొడ్డ శ్రీధర్ బాబు నంద్యాల రామిరెడ్డి పిల్లుట్ల కనకయ్య, కొండ కోటయ్య , కొడారు శ్రీను, , కట్ట కోల నాగేశ్వరరావు సిరాపురపు శీను దొడ్డ నారాయణ కుటుంబ సభ్యులు సిపిఐ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మన చద్దన్నం షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 11)**



గద్వాల జిల్లా కేంద్రంలో బీమ్ నగర్ కృష్ణ రోడ్డు నందు మన చద్దన్నం షాప్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించరూ షాప్ యజమాని ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారుమన చద్దన్నం లో ఎమ్మెల్యే జొన్న రాగి చద్దన్నం తినడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కలుషితమైన ఆహారాలు, మసాలాలు తో రుచికరమైన ఆహారాలు తినడం జరుగుతుంది దీనివల్ల చిన్న వయసులోనే రకరకాల సమస్యలు రోగాలు రావడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు తమ జీవన లో పోషకాలు విటమిన్లు కూడిన పదార్థాలను ఆహారాలను స్వీకరించాలి. ఈ చద్దన్నం రాగి జొన్న, కొర్రల పొంగలి, సోమల పొంగలి,అరికెల చద్దన్నం తినడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుంది. మనిషి జీవన విధానంలో మంచిగా ఆరోగ్యం పోషక పదార్థాలతో తీసుకొని వ్యాయామం, యోగా వంటి క్రమంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ రామలింగేశ్వర కాంప్లే, సర్పంచ్ శివ,మాజీ కౌన్సిలర్ నరహరి గౌడు,నరహరి శ్రీనివాసులు, పూడూర్ కృష్ణ, నాయకులు అజయ్, బంగి సుదర్శన్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగశంకర్, కేశవ్ రెడ్డి, సంగాల నరసింహులు, ఫారుక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంగపల్లి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపు.**

**రూ.224 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన సభలో పాల్గొననున్న మంత్రులు,ఎంపీ, ఎమ్మెల్యేలు**



**మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఆదివారం రోజు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం రోజు మీడియా సమావేశం నిర్వహించిన బీర్ల అయిలయ్య,ఆదివారం రోజు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం)పథకం కింద ఆలేరు నియోజకవర్గంలో సుమారు రూ. 224 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు వంగపల్లి గ్రామంలో ఘనంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, హాజరుకానున్నట్లు వెల్లడించారు. అలాగే, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసీఎస్)నూతన చైర్మన్లు, డైరెక్టర్లను ఇదే వేదికపై ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. రూ. 224 కోట్లతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులు:ఆలేరు -- జీడికల్ రహదారికి రూ. 17 కోట్లు;జీడికల్ --గుండాల - - మోత్కూర్ రహదారికి రూ. 35 కోట్లు; వంగపల్లి -- ఖప్రాయిపల్లి రహదారి : రూ. 90 కోట్లు;ఆలేరు -- జగదేవ్‌పూర్ (చల్లూరు, ఇబ్రహీంపూర్ మీదుగా) : రూ. 61 కోట్లు;తుర్కపల్లి -- రంగపూర్ (మాదాపూర్, చీకటిమామిడి మీదుగా)రూ. 20.60 కోట్లు;ఈ రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి పైలాన్‌ను మంత్రులు ప్రారంభించనున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో,రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ ప్రాజెక్టులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించగలరని, వ్యాపార, పారిశ్రామిక కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆదివారం రోజు నిర్వహించనున్న ఈ చారిత్రాత్మక బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పిఎసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతులు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీర్ల అయిలయ్య విజ్ఞప్తి చేశారు.

# కరకాల శంకర్‌కు కళాకారుల ఘన నివాళి

**సినీ కవి గాయకులు తెల్లం మురళి మధు**

**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 11**

ప్రజా చైతన్యం కొసం సామాజిక జానపద గీతాలు రచనలు చేసిన మండలంలోని నకేరకొమ్ముల గ్రామానికి చెందిన కరకాల శంకర్ హఠాత్ మరణం కళారంగానికి శంకర్ కుటుంబానికి అత్యంత తీరని లోటని సిని గేయ రచయిత సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు అన్నారు. శనివారం రోజు కరకాల శంకర్ దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులు కళాకారులు ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెల్లం మురళి మధు మాట్లాడుతూ దేశంలో న్యాయం కోసం నలిగి పోతున్నా ప్రజలకు చైతన్యం కలిగించేందుకు కరకాల శంకర్ రాసిన పాటలు సాహిత్యం మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. శంకర్ మరణించిన ఆయన రాసిన పాటలు సాహిత్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. కరకాల శంకర్ రాసిన పాటలను హుస్నాబాద్ కు చెందిన టివి,రేడియో జానపద సీనియర్ గాయకులు గడిపె మల్లేశ్ పాడి వినిపించడంతో కుటుంబ సభ్యులు బంధువులను కంటతడి పెట్టించాయి. కరకాల శంకర్ తొ గత 3 దశాబ్దాలకు పైగా ఉన్న అనుబంధం కలిసి పాడిన పాటలు తెలంగాణ ఉద్యమ ప్రజా పోరాటాలు గత స్మృతులను గడిపె మల్లేశ్ గుర్తు చేసి కరకాల శంకర్ మరణం ప్రజలకు అత్యంత తీరని లోటని గడిపె మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జెఎసి కొ-చైర్మన్ ద్యాగల సారయ్య కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అధ్యక్షులు. వెన్న రాజు నాయకులు కొడముంజ మహెందర్,కరకాల శంకర్ సతీమణి



స్వరూప,కుమార్తె కప్పల,శివాణి,కప్పల మనోహర్, కుమారులు చరణ్,కిరణ్, కుటుంబ సభ్యులు కరకాల కొమురయ్య మాసం రాజవ్వ,కరకాల రాజయ్య,మాసం బాలయ్య, కరకాల కిష్టయ్య,కాయిత రాందాస్, కరకాల శ్రీనివాస్,ఎత్తు పద్మ,కరకాల శంకర్ ముద్దమల్ల కౌసల్య,కరకాల పద్మ,ముద్దమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రోత్సాహం

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి నాగరాజు (జూలై 11)**

ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 2000 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటల సాగును లక్ష్యంగా నిర్ణయించామని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఇటిక్యాల మండలం, బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర నూనె ఉత్పత్తి సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 57 మొక్కలను నాటుకోవచ్చని, ప్రతి మొక్క ధర రూ. 193 కాగా ఇందులో రైతులు కేవలం రూ. 20 చొప్పున చెల్లిస్తే సరిపోతుంది. తోటల్లో ఐదు హెక్టార్ల వరకు ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్య పరికరాలు ఏర్పాటు చేసుకోవడానికి 90 శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు. బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన 1777 మంది రైతులు 7164.72 ఎకరాల్లో ఇప్పటివరకు ఆయిల్ పామ్ తోటలను సాగు చేశారన్నారు. ఇందులో 2014.53 ఎకరాల్లో 349 మంది రైతులకు 4619.64 టన్నుల దిగుబడి రాగా రూ. 100267169 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఆయిల్ పామ్ తోటల సాగుకు దరఖాస్తు చేసుకునే రైతుల సాగు భూమి, విద్యుత్ సదుపాయం, నీటి లభ్యతను ముందుగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకునే రైతులకు ప్రాధాన్య క్రమంలో క్షేత్ర పరిశీలన పూర్తయ్యాక మొక్కలను అందించడం జరుగుతుందని తెలిపారు. బిందు సేద్య సౌకర్యం ఏర్పాటు చేసుకోవడానికి కూడా దరఖాస్తులు అందజేస్తే పరికరాలను మంజూరు చేస్తారన్నారు. రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తులను పొంది పూరించాక అవసరమైన డాక్యుమెంట్లను జతపరిచి ఇవ్వాలన్నారు. మొక్కల ఖరీదుకు సంబంధించి రైతుల వాటాగా చెల్లించాల్సిన డబ్బులు డిహెచ్ఎస్ఓ గద్వాల. పేరున మాత్రమే డిడి తీసి ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు రాజ్ కుమార్, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి 8977714301, గద్వాల ధరూర్ మల్దకల్ మండల రైతులు ఉద్యాన అధికారి రాజశేఖర్ 8977714295, అలంపూర్ మానవపాడు ఉండవెల్లి వడ్డేపల్లి ఇటిక్యాల ఎర్రవల్లి రైతులు ఉద్యాన అధికారి ఇమ్రాన్ 8977714296, ఐజా గట్టు కేటీ దొడ్డి రాజోలి మండలాలకు చెందిన రైతులు సంబంధిత ఉద్యానాధికారి మహేష్ 8977714297 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# శాతవాహన క్రీడా మైదానంలో అత్యాధునిక ‘సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్’ నిర్మాణానికి భూమి పూజ

**“విశ్వవిద్యాలయ స్థాయి క్రీడలకు పెద్దపీట- ఆచార్య ఉమేశ్”**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 11 :**

విశ్వవిద్యాలయ క్రీడా రంగాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఒక కీలక అడుగు పడింది. శాతవాహన క్రీడా మైదానంలో సుమారు రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన ‘సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్’ (మానవ నిర్మిత కృత్రిమ క్రీడా మార్గం) నిర్మాణ పనులకు ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ శనివారం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. క్రీడా మైదానాన్ని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది క్రీడాకారులకు జాతీయ పోటీలకు సమానమైన ట్రాక్‌పై ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులలోని క్రీడా ప్రతిభను పెంచేందుకు ఈ నిర్మాణం చేపట్టాను న్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు వారికి జాతీయ స్థాయి శిక్షణ అవకాశాలను కల్పించేందుకు ఈ అధునాతన సింథటిక్ ట్రాక్ ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన, బలమైన యువతను దేశానికి అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ?రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులకు మెరుగైన శిక్షణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రణాళిక ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వారి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విసి ఓ ఎస్ డి డా. హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, ఆర్ట్స్, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, విశ్వవిద్యాలయ ఇంజనీర్ ప్రకాష్ రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిషోర్, క్రీడా శాఖ సెక్రెటరీ డా. నజీముద్దీన్ మున్వర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది క్రీడా విభాగం అధికారులు, పాల్గొన్నారు.



# శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండి లెక్కింపు

**మీడియా టుడే వలిగొండ జూలై : 11**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం రోజు ఉదయం 10.00 గంటలకు శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వామివారికి భక్తులు చెల్లించిన కట్న కానుకలను లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తపెల్లి వెంకటయ్య ఒక పత్రికా ప్రకటన తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు పోలీస్ సిబ్బంది బ్యాంక్ అధికారులు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడుఖమ్మంలోమంత్రిగడ్డంవివేక్ వెంకటస్వామినిఘనంగాసన్మానిద్దాం

**మాలమహానాడురాష్ట్ర ఉపాధ్యక్షుడు.హైకోర్టు అడ్వకేట్.పల్లారాజశేఖర్**

**నేలకొండపల్లి జూలై11మీడియా టుడే ప్రతినిధి**



నేడు భద్రాచలం పట్టణంలోజరిగే మాల మహానాడు బహిరంగ సభకు ఖమ్మం మీదుగా వెళుతున్న తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని ఖమ్మంలో ఆపి మాల మహానాడు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయించినట్లు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు. హైకోర్టు అడ్వకేట్ అల్లా రాజశేఖర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఉంటుందని ఖమ్మంలో అందుబాటులో ఉన్న మాల సోదరులు నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పల్లా రాజశేఖర్ పిలుపునిచ్చారు. అందుబాటులో ఉన్న మాల సోదరులంతా ఉదయం ఏడు గంటలకు ఖమ్మం లోనే శ్రీ శ్రీ సర్కిల్ వద్దకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ సేవలు

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి**

**చేవెళ్ల, జూలై 11 (మీడియా టుడే)**



ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితపై చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, హెల్ప్ డెస్క్ ను శనివారం మున్సిపల్ కమిషనర్ తో కలిసిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని ప్రతి అర్హత ఓటరు తమ ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాన్ని సంబంధిత బూత్ లెవల్ అధికారులకు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్ సేవలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేపు ఆదివారం కూడా మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్, ఆన్ లైన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా తమ ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు ఉమేందర్, వెంకటేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన-రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్.**

**జూలై11(మీడియా టుడే):-**




ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ శనివారంప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలంలోని కొత్త తండా గ్రామం, పోలింగ్ స్టేషన్ నెం.154లో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నమోదు అధికారి ఈఆర్ఓ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ పనుల పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ, స్వీకరణ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో జడ్చర్ల ఏఈఆర్ఓ తహసీల్దార్ నర్సింగరావు, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బూత్ లెవల్ అధికారి బీఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కొదురుపాకలో అవగాహన ర్యాలీ

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 12 :**




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అంజెలీనా ఆల్ఫ్రెడ్ మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నాగేంద్రబాబు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొదురుపాకలో గ్రామంలో వైద్యాధికారి డా. రేణు ప్రియాంక ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ, తల్లి--శిశు ఆరోగ్యం, సమతుల్య జనాభా ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎస్.ఓ. సుల్తాన్ తిరుపతి, సంజీవ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి**



**మర్కూక్ జూలై 11(మీడియా టు డే )**

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలోని కర్కపట్ల వరదరాజ్‌పూర్ గ్రామలలో నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం నిర్వహించారు. నూతన గృహప్రవేశం లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్,ములుగు డివిజన్ ఆత్మకమిటి చెర్మన్ తాండ కనకయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు,నాయకులతో కలిసి నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశలను ప్రారంభించారు. తధానంతరం వర్ధరాజ్ పూర్ లో వర్ధరాజా స్వామి ఆలయాపనులను పరిశీలించి లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తుంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ అభిమానాలు పొందుతున్న కాంగ్రెస్ పార్టీఅని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని, యువతకు ఉద్యోగాలు కల్పించడం,రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రైతు భరోసా నిధులు పంపిణీ,సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ బిల్,సన్న బియ్యం పంపిణీ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు మడమైన కిష్టయ్య, పత్తి నర్సింలు, భాస్కర్, ర్యాకం యాదగిరి, నాగిరెడ్డి,ఉప సర్పంచ్ లు అన్వర్,సరిత కిషన్,విజయ రమేష్,మర్కూక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,సినియర్ నాయకులు సుగుణకర్ రెడ్డి, బిక్షపతి,రాములు గౌడ్,శ్రీనివాస్ రెడ్డి బాలకృష్ణ,శ్రీశైలం,పాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు

# చెత్తను తరలించే లారీలను అడ్డుకోవాలని జేఏసీ పిలుపు

**తెల్లవారుజామునే జేఏసీ నాయకుల అరెస్టులు**

**బండ్లగూడ ప్రధాన రహదారిపై నాయకుల ఆందోళన**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర జూలై 11**

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జవహర్ నగర్ లో ఉన్న డంపు యార్డ్ కు వచ్చే చెత్త వాహనాలను అడ్డుకోవాలని డంప్ యార్డు వ్యతిరేక జేఏసీ కమిటీ గత కొన్ని రోజుల నుండి పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు బుధవారం చెత్త వాహనాలను అడ్డుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతోపాటు బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు సిద్ధమయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోకి దిగి, శనివారం తెల్లవారుజామున పోలీసులు కీసర, జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం, కీసర ప్రాంతాలలో ఉన్న ముఖ్య నాయకులైన మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, పాండాల యాదగిరి గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సంపనబోల్ హరి గౌడ్, రమేష్ గౌడ్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాలరాజు యాదవ్, కృష్ణ యాదవ్, కొండల్ ముదిరాజ్, సాయినాథ్ గౌడ్, దర్మేందర్, నర్సింగరావు తదితర నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇది తెలుసుకున్న మరి కొంతమంది నాయకులు ఆగ్రహానికి గురైన జేఏసి నాయకులు సమ్మిరెడ్డి, సంజీవ రెడ్డి, గోగుల సరిత, పాండాల అనురాధ, ముప్పా రామారావు, ప్రసాద్ గౌడ్ తదితర నాయకులు బండ్లగూడ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. రాంకీ సంస్థ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఇది తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను చెల్లా చెదురు చేసి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన డంప్ యార్డును తొలగించే వరకు ఆందోళనలో, ధర్నాలు ఆగవని వారు హెచ్చరించారు. డంప్ యార్డ్ వల్ల లక్షలాది మంది జీవితాలు రోగాల భారీన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా డంప్ యార్డ్ వద్దకు ఆందోళనకారులు వెళ్లకుండా అన్ని రహదారుల వెంట భారీ పోలీస్ బందోబస్త్ ను నిర్వహించారు.

# ఆధ్యాత్మిక కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలి

**సర్‌లో ఉన్న లోపాలు సరి చేయాలి**



**సిపిఎండిమాండ్గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 11)**

దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. శ్రీ రామ్ నాయక్ యూనియన్ గవర్నమెంట్ ను డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మత ప్రాతిపదికన ప్రజల మధ్య విద్వేశ రాజకీయాలు సృష్టిస్తూ ఆధ్యాత్మిక పేరుతో అక్రమాలు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమాలు జరుగుతున్న ఆధ్యాత్మిక కేంద్రాలలో బీజేపీ అధికారంలో ఉందని, ఆయా ఆధ్యాత్మిక కేంద్రాలలో ఆర్ఎస్ఎస్ నాయకులే ట్రస్టీ లుగా ఉండటం అనేక సందేహాలకు తావిస్తున్నదన్నారు. సర్ లో ఉన్న లోపాలను సరి చేసి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. యువతకు పోటీ పరీక్షలు తర్ఫిదు తీసుకునే గ్రంథాలయాలు సైతం పతనావస్థలో ఉన్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు మద్దతుగా 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలనే డిమాండ్ తో ఈనెల 15 న హైద్రాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరుద్యోగుల మహాధర్నాకు జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని నిరుద్యోగులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లేదని, దశాబ్దాలుగా సమస్యలు పరిష్కరించక పోవడం వల్ల విద్యా వ్యవస్థ నాశనం అవుతున్నదని విమర్శించారు. జిల్లా లోని ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతున్న జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. వైద్య రంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, బాధితులకు అండగా పోరాడితే పోలీసులు అక్రమంగా కేసులు బనాయించి ప్రజా ఉద్యమాల అణచివేతకు పాల్పడుతున్నారని విమర్శించారు. జిల్లా లో విద్యా, వైద్య రంగ సమస్యల పై అధ్యయనం చేసి, సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆర్డీఎస్ పైన కర్ణాటక ప్రభుత్వం కడుతున్న అక్రమ ప్రాజెక్టులను నిలిపివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్డీఎస్ దగ్గర మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రులు చేసుకున్న ఒప్పందాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తుమ్మిళ్ల రిజర్వాయర్ కింద మల్లమ్మ కుంట రిజర్వాయర్ ను నిర్మించేందుకు రైతుల వద్ద సేకరిస్తున్న భూములకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గట్టు ఎత్తిపోతల పథకం తో పాటు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. సీడ్ పత్తి విషయంలో నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్న వారిపై జిల్లా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు,వీవీ నరసింహ, పరం జ్యోతి, ఉప్పేర్ నరసింహ, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణలో బూత్ లెవెల్ ఏజెంట్లు(బీఎల్ఏ) క్రియాశీలక పాత్ర

**కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన**



**నిజామాబాదు జులై 11 (మీడియా టుడే ప్రతినిధి):**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణలో బూత్ లెవెల్ ఏజెంట్లు(బీఎల్ఏ) క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇది కేవలం బూత లెవెల్ అధికారుల (బీఎల్ఓ) పని అని భావించకుండా, బీఎల్ఏ లు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. నిజామాబాద్ నగరంలోని 6వ డివిజన్ పరిధిలో గల భూలక్ష్మి మాత ఆలయం కమ్యూనిటి హాల్ లో శనివారం సాయంత్రం నగర మేయర్ కే.ఉమారాణితో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, బోధన్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఆశించిన రీతిలో వేగవంతంగా సాగుతోందని, అర్బన్ నియోజకవర్గంలో మాత్రం మందకొడిగా ఉందని పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా గణాంకాలతో సహా వివరించారు. అర్బన్ సెగ్మెంట్ లోనూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ వేగవంతం అయ్యేందుకు బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, పూర్తిస్థాయిలో తోడ్పాటు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంను బీ.ఎల్.ఓకు అందించేలా చూడాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి రోజు 50 ఎన్యూమరేషన్ ఫారంలు ఓటర్ల నుండి స్వీకరించి బీ.ఎల్.ఓలకు అందజేయవచ్చని సూచించారు. గడువు ముగింపు సమయం వరకు వేచి చూడకుండా, ముందుగానే ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా ఓటర్లకు అవగాహన కలిపించాలని అన్నారు. లేని పక్షంలో ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేయడానికి, అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్/డబుల్ (ఏ.ఎస్.డీ) జాబితా రూపొందించడానికి సమయం సరిపోక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు వేగంగా తమ ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ కృషి చేయాలని సూచించారు. ఓటర్లు తగిన వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వారికి సహకారం అందించేలా నగరంలోని ప్రతి మున్సిపల్ సర్కిల్ పరిధిలో హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఓటర్లు ఎన్నికల సంఘం వెబ్ సైట్ నుండి కూడా వివరాలు పొందవచ్చని సూచించారు. ఒకవేళ ఎవరికైనా గత ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా వివరాలు తెలియకపోయినా సరే, వారు ఎన్యూమరేషన్ ఫారంపై కనీసం సంతకం చేసి గడువు తేదీ లోపు బీ.ఎల్.ఓలకు అందించాలన్నారు. అప్పుడే వారి పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని అన్నారు. ఒకవేళ ఎన్యూమరేషన్ ఫారం బీ.ఎల్.ఓలకు తిరిగి ఇవ్వకపోతే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని కలెక్టర్ కరాఖండీగా తేల్చి చెప్పారు. ఎంతటి వారు అయినా, ఏ స్థాయిలో ఉన్నా సరే, ఎన్యూమరేషన్ ఫారం అందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు పొందుపర్చలేకపోయిన వారికి, తప్పుగా వివరాలు నమోదు చేసిన వారికి ముసాయిదా జాబితాను వెల్లడి చేసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నోటీసు ఇచ్చి, హియరింగ్ కు పిలుస్తారని కలెక్టర్ తెలిపారు. అప్పుడు వారు తగిన ధృవీకరణ పత్రాలు చూపిస్తే ఓటరు జాబితాలో పేరు నమోదు చేస్తారని అన్నారు. కానీ అసలుకే ఎన్యూమరేషన్ ఫారం తిరిగి ఇవ్వకపోతే మాత్రం ముసాయిదా ఓటరు జాబితానే పేరు ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు, ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఓటర్లు అందరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలను బీ.ఎల్.ఓలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటివరకు కొంత జాప్యం జరిగి ఉండవచ్చని, ఇకనైనా అర్బన్ లో ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా బీ.ఎల్.ఏల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మల్లేష్ యాదవ్, వైష్ణవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, నిజామాబాద్ నార్త్ తహసిల్దార్ హరికిషోర్, బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలు, సూపర్వైజర్లు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# జగదేవ్‌పూర్‌లో గంజాయి దందా గుట్టురట్టు.. ఇద్దరు అరెస్ట్


**జగదేవ్ పూర్ :జులై 11 (మీడియా టుడే)**



జగదేవ్‌పూర్ పోలీసులు నిర్వహించిన దాడిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి 80 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, హోండా యాక్టివా, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి గంజాయిని తీసుకొచ్చి జగదేవ్‌పూర్, గజ్వేల్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తేలింది. శనివారం జగదేవ్‌పూర్ సబ్‌స్టేషన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేయగా ఇద్దరు పట్టుబడగా, మరో ఇద్దరు పరారయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, పరారీలో ఉన్న వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని గజ్వేల్ ఏసీపీ నర్సింలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చిరంజీవి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 11**



ఇల్లంతకుంట మండలం రామోజీపేటలో శనివారం హృదయాన్ని కదిలించే సేవా కార్యక్రమం నిర్వహించారు. కమలాపూర్ మండలానికి చెందిన చిరంజీవి అభిమాని అనీల్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ప్రతి సంవత్సరం అందిస్తున్న రూ.20 వేల విద్యా సహాయాన్ని ఈ ఏడాది కూడా ఆయన భార్య స్వప్నకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు. దివంగత అనీల్ కు ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారి విద్యాభ్యాసానికి చేయూతగా ప్రతి ఏడాది ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు బసవరాజ్ శ్రీనివాస్ తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం సమాజం బాధ్యత అని ఈ సందర్భంగా వి. హనుమంతరావు పేర్కొన్నారు బసవరాజు శ్రీనివాస్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, నాయకులు జనగామ నాగరాజు, అరుణ్ తేజ చారి, మిడిదొడ్డి కపిల్ మాధవ్, గాలిపెల్లి కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబాలే సమాజాభివృద్ధికి పునాది

**గర్భధారణల మధ్య సరైన వ్యవధి తప్పనిసరి.. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ పిలుపు**

**. కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించాలి.. జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 11):**

ఆరోగ్యవంతమైన తల్లి--శిశు సంక్షేమంతో పాటు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గర్భధారణల మధ్య సరైన వ్యవధి ఎంతో కీలకమని జిల్లా వైద్య ు ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం--2026 సందర్భంగా అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ మాట్లాడుతూ,.... ప్రణాళికాబద్ధమైన కుటుంబ వ్యవస్థ ద్వారా తల్లి--శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు కుటుంబాల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయని అన్నారు. పెరుగుతున్న జనాభా వనరులపై ఒత్తిడిని పెంచి ఆహారం, తాగునీరు, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక అవసరాలపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ, గర్భనిరోధక సాధనాల వినియోగం, మాతా--శిశు ఆరోగ్య సేవలపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జూలై 11 నుంచి జూలై 18 వరకు "ఆరోగ్యకరమైన మాతా--శిశు సంక్షేమం కోసం గర్భధారణల మధ్య సరైన వ్యవధి -- అనాలోచిత గర్భధారణల నివారణ" అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా, సమర్థవంతంగా ఎదుగుతాయి" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.

**జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు:**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన సదస్సులు, ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ర్యాలీలు, కుటుంబ నియంత్రణ సేవల ప్రోత్సాహ కార్యక్రమాలు, అర్హులైన దంపతుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డా. ఆనంద్ తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజల్లో కుటుంబ సంక్షేమంపై చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

**విశిష్ట సేవలకు గుర్తింపు:**

ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలతో సత్కరించారు. అలాగే ఒక్క ఆడపిల్లతో కుటుంబ నియంత్రణ చేయించుకున్న దంపతులకు రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. లావణ్య, డా. గీత, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. గీత, డా. శ్రీదేవి, డా. నాగరాజు, డా. పవన్ రెడ్డి, డా. కౌశిక్, డెమో వసంత రెడ్డి, ఉషారాణి, విజయ్ కుమార్, జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుఆశీర్వాదసభనుజయప్రదంచేసిన ప్రతి ఒక్కరికీకృతజ్ఞతలు

**నేలకొండపల్లిమండలకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుకమిటీఅధ్యక్షుడు కొడాలి గోవిందరావు**

**నేలకొండపల్లి జూలై 11మీడియా టుడే**



చింతకానిమండల పరిధిలోని జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేసిన జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్,జిల్లాఅధికార యంత్రాంగం,ఉమ్మడి ఖమ్మం జిల్లారైతాంగసోదరసోద రీమణులకు, జిల్లాకాంగ్రెస్‌నాయకులకూ ,మండల, పట్టణనాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు, సభ విజయవంతానికి సహకరించిన ప్రింట్ ఎలక్ట్రాని క్ మీడియా ప్రతినిధులకు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేలకొండపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతు ఆశీర్వాద సభకు రైతులు,ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల ఆనందంవ్యక్తంచేశారు.సభ నిర్వహణకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి సేవలు అభినందనీయమని కొనియాడారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మంత్రివర్గ సభ్యులు,ఎమ్మెల్యేలుమాలోత్ రాందాస్ నాయక్,మట్టా రాగమయి దయానంద్, ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులందరికీ కొడాలి గోవిందరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 11953: చిగురుమామిడి మండల కేంద్రంలో బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 11**

: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ ,పంపిణీ చేశామన్నారు. బీజేపీ నాయకులు మాట్లడుతు బండి సంజయ్ కుమార్ పేద ప్రజలకోసం కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి కోసం హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని ,సామాన్య కార్యకర్త నుండి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా ఎంతో కష్టపడి ఎదిగిన తీరు బీజేపీ కార్యకర్తలకు ఆదర్శమని తెలియజేశారు. బండి సంజయ్ కుమార్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకొని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి, మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించి పేద ప్రజలకోసం సేవ చేయాలని కోరుకుంటూన్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోబి.జే. వై . ఎమ్ జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్, మండల అధ్యక్షుడు పోలోజ్ సంతోష్, అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,.జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యల మురళీ మనోహర్ సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ అచ్చ రవీందర్ ఓబీసీ మూర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య మాజీ ఉపసర్పంచ్ బుధ్ధర్తి మహేందర్ కంది శంకర్ బుర్ర శ్రీనివాస్ భీమర లక్ష్మణ్ శ్యమకూర మోహన్ రెడ్డి విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపెల్లి సదా చారి కాసాని సతీష్ బరిగేలా మోహన్ నడిగొట్టు కిరణ్ అరిగేలా రాజయ్య రాజేందర్ సిద్దెంకి అనిల్ ఎన్నం సంతోష్ పెసరి హరీష్ తులైల వెంకటేష్ స్యమకూర శేఖర్ రెడ్డి దొంత కర్ణకర్ పెండ్యాల రాజేందర్ కయ్యం రజనీకాంత్ నరేందర్ రెడ్డి మాచమల్ల బుజ్జన్న బొయిని సందీప్ గట్టు అజయ్ పైసా అనిల్ పైసా రాజశేఖర్ జూపాక రాకేష్ బోయిని చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 11 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా జనాభా నియంత్రణ మాతా శిశు సంరక్షణ అవగాహన సదస్సులు

**జిల్లావైద్యఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ చల్ల మధుసూదన్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది . మీడియా టుడే జూలై 11:**

జిల్లా కేంద్రంలో ఐడిఓసి డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం నందు ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూజూలై 11 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా జనాభా నియంత్రణ ,మాత శిశు సంరక్షణ ,అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరములు ఎడం ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని దీనివలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని ఆర్థిక అభివృద్ధి,ఆరోగ్యం,విద్య సమానత్వం బాధ్యతయుతమైన జీవనవిధానం చిన్నకుటుంబంతో నేసాధ్యమని తెలిపారు,ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంఘనంగా నిర్వహిస్తారు.??2026 సంవత్సరానికి గాను దీని ప్రధాన థీమ్ యువత ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడంనేడు, భవిష్యత్తు కోసం-తెలంగాణలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ ఆరోగ్య సంరక్షణ మరియు సుస్థిర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి విద్యాసంస్థలు, మరియు స్వచ్ఛంద సంస్థలు, జనాభా నియంత్రణ మరియు వనరుల సద్వినియోగం పై ప్రత్యేక సదస్సులునిర్వహిస్తున్నాయి. అదేవిధంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ13-07-2026 నాడు నిర్వహించబోయే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమమును విజయవంతముగా నిర్వహించాలని సూచించారు.కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వారికి శాలువా మెమొంటోళ్ళతో




సన్మానించారు బెస్ట్ ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్ డాక్టర్ దివ్య జిజిహెచ్,డాక్టర్ కేజీయ గైనకాలజిస్ట్, డాక్టర్ రోహిణి భూపాలపల్లి,శ్రీలత ఏఎన్‌ఎంమొగుళ్లపల్లి, రాజశ్రీ ఆశ పొట్లపల్లి గ్రామం,మధుమిత వైఫ్ ఆఫ్ సంతోష్ రాజీవ్ కాలనీ భూపాల్ పల్లి ఒక బిడ్డ కలిగి ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించు కున్నారు , ఈ కార్యక్రమంలో పి ఓ లు డాక్టర్ శ్రీదేవి సందీప్ డెమో కె శ్రీదేవి ఏ ఎం ఓ సుధాకర్, సూపర్వైజర్లు ఏఎన్‌ఎంలు హెల్త్ అసిస్టెంట్లు,ఆశాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూమి రీసర్వే అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి

**రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 11:**

భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూమి రీసర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులనుఆదేశించారు. శనివారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయం నుండి భూ రీ-సర్వే, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్,హైదరాబాద్ నుండిరెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహనిర్మాణ శాఖ డైరెక్టర్ విపి గౌతం తదితరఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలోచేరలేక పోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యనుకూడాపరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని,తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టినట్లు తెలిపారు. రీసర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలాచర్యలుతీసుకుంటామని స్పష్టం చేశారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లిరెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. లిసెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ప్రతి అర్హత కలిగిన బాలబాలికకు అల్బెండజోల్ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలి - డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 11):** జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ ఆదేశించారు. ఆరోగ్య, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన బాలబాలిక ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ మాట్లాడుతూ,... జూలై 13, 2026న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం, జూలై 20, 2026న మాప్-అప్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సమాజ స్థాయిలో అల్బెండజోల్ మాత్రలను అందజేయనున్నట్లు వెల్లడించారు. 1--2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడి చేసి నీటితో, 2--3 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్రను పొడి చేసి నీటితో ఇవ్వాలని సూచించారు. వయస్సుకు అనుగుణంగా నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదల సమస్యలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హత కలిగిన బాలబాలికకు అల్బెండజోల్ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని డా. కె. ఆనంద్ సూచించారు.

# దివ్యాంగురాలు దేవమ్మ గోడును విన్న జిల్లా కలెక్టర్

**సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన కలెక్టర్**

**మీడియా టుడే నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 11):** నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దేవమ్మ గౌడ్ ను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఎంత శ్రద్ధగా ఆలకించారు. ఆమె సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ హామీతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం నాదేపల్లి మైసమ్మ దేవస్థానాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆలయ పరిసరాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవమ్మ తన దయానంద జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఎక్కడికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని మూడు చక్రాల మోటార్ వాహనం మంజూరు చేస్తే తన జీవిత ప్రయాణం సులభతరం అవుతుందని వికలాంగురాలు దేవమ్మ జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. దేవమ్మ మాటలను ఓపిగ్గా విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆమెకు మూడు చక్రాల వాహనం మంజూరయ్యే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని దేవమ్మకు స్వయంగా హామీ ఇచ్చారు. అంతటితో ఆగకుండా దేవమ్మకు వికలాంగుల పింఛన్ సక్రమంగా అందుతుందా... ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే అంశంపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆమెను అడిగి పూర్తి



వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పోక్సో కక్షతో రక్తపాతం..!

- ఒకే రాత్రిలో ఆరు ప్రాణాలు బలి
- కేసు పెట్టిన కుటుంబంతో పాటు భార్య, ఇద్దరు చిన్నారుల దారుణ హత్య
- తండ్రికి ఫోన్ చేసి 'ఆత్మహత్య చేసుకుంటా'నంటూ పరారీ
- నిర్లక్ష్యం వహించిన సీఐఎస్ఐ పై సస్పెన్షన్ వేటు
- బాధిత కుటుంబాలు పరామర్శించడానికి వెళ్తున్న బిఆర్ఎస్ నేతల అరెస్టు







**చేవెళ్ల జూలై 11 మీడియా టుడే**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఆరు హత్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. తనపై పోక్సో కేసు నమోదు కావడాన్ని జీర్ణించుకోలేకపోయిన ఓ వ్యక్తి కక్షతో వ్యవహరించి.. కేసు పెట్టిన కుటుంబంతో పాటు తన భార్య, ఇద్దరు చిన్నారులను కూడా అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది.

**పోక్సో కేసుతో మొదలైన కక్ష**

షాబాద్ మండలం దైవాలగూడకు చెందిన రాజ్‌కుమార్ కొన్నేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన సరితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబంతో కలిసి షాబాద్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. ఇంటి పక్కనే ఉండే మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తల్లి లక్ష్మి ఈ ఏడాది మే 16న షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు రాజ్‌కుమార్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి అతడు పరారీలో ఉన్నాడు.

**మొదట కేసు పెట్టిన కుటుంబంపై దాడి**

శుక్రవారం రాత్రి షాబాద్‌కు వచ్చిన రాజ్‌కుమార్ ముందుగా తనపై ఫిర్యాదు చేసిన లక్ష్మిపై దాడి చేసి హత్య చేశాడు. అడ్డుకునేందుకు వచ్చిన లక్ష్మి అత్త రుక్కమ్మను కూడా హతమార్చాడు. అనంతరం మైనర్ బాలికను బలవంతంగా తీసుకెళ్లి తన స్వగ్రామమైన దైవాలగూడ సమీపంలోని చెరువు వద్ద హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**భార్య, పిల్లలపై కూడా కిరాతకం**

అనంతరం తన ఇంటికి వెళ్లిన నిందితుడు భార్య సరితతో పాటు కుమారులు పరీక్షిత్, పృధ్వాన్ష్‌లను కూడా అత్యంత దారుణంగా హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.



**తండ్రికి ఫోన్... తర్వాత స్విచ్ ఆఫ్**

హత్యల అనంతరం రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి "ఆరుగురిని హత్య చేశాను.. నేను కూడా ఆత్మహత్య చేసుకుంటున్నాను" అని చెప్పి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు సమాచారం. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ సిపి**

సమాచారం అందుకున్న పోలీసులు ఆరు మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫ్యూచర్ సిటీ సీపీ, డీసీపీతో పాటు ఇతర ఉన్నతాధికారులు ఘటనాస్థలాలను పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్**

షాబాద్ మండలం దైవాలగూడలో పోక్సో కేసు నిందితుడి చేతిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దారుణంగా హత్యకు గురైన ఘటనలో బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, పద్మా దేవేందర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదే ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని శంకర్‌పల్లి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలు, భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. షాబాద్‌లో జరిగిన విషాద ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మల్కాపూర్ వద్ద మీడియాతో మాట్లాడిన ఆమె, పోక్సో కేసు నమోదైన సమయంలోనే పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఈ దుర్ఘటన జరిగేది కాదన్నారు. నిందితుడు ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు, అందులో చిన్నారులను కూడా హతమార్చడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద విద్య, హోంశాఖలు ఉండగా రాష్ట్రంలో పిల్లల భద్రత, శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని విమర్శించారు. మరో పోక్సో కేసులో నిందితుడి అరెస్టుకు తొమ్మిది రోజులు పట్టడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.



**షాబాద్ పిఎస్ ముందు కుటుంబ సభ్యుల ఆందోళన**

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురుని హత్య చేయడంతో కుటుంబానికి సంబంధించిన బంధువులు ప్రతిపక్ష నాయకులు షాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. షాద్నగర్ నుంచి చేవెళ్ల వెళ్లే వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. దాదాపు 12, 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గం చూపించారు. వెంటనే రాజ్ కుమార్ ను ఉరితీయాలని బంధువులు డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే యాదయ్య పై ఆగ్రహం వ్యక్తం చేసిన బంధువులు గ్రామస్తులు**

పరామర్శించడానికి షాబాద్ వెళ్లిన ఎమ్మెల్యే యాదయ్యపై బంధువులు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదయ్య డౌన్ డౌన్ ప్రభుత్వం డౌన్డౌన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**షాబాద్ సీఐ కాంత రెడ్డి ఎస్సై రమేష్ పై సస్పెన్షన్ వేటు**

షాబాద్ లో ఆరుగురి దారుణ హత్యల కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐ కాంత రెడ్డిని ఎస్సై రమేష్ ని సీపీ తరుణ్ జోషి సస్పెండ్ చేశారు. మైనర్ బాలిక ఫిర్యాదు చేసినా, నిందితుడు రాజ్ కుమార్ పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయకపోవడాన్ని బాధితుల కుటుంబ సభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులే నిందితుడికి సహకరించారని వారు ఆరోపించగా, విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు సీఐపై చర్యలు తీసుకున్నారు.

**రాజ్ కుమార్ ను పట్టించిన వారికి రెండు లక్షల నగదు ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి**

ఆరుగురిని చంపి పరారైన నిందితుడు రాజ్ కుమార్ ను పట్టించిన వారికి రెండు లక్షల నగదు అందజేస్తామని ఫీచర్ సిటీ కమిషనర్ తెలిపారు. హత్యలు చేసిన తర్వాత నిందితుడు నందిగామ లో కారు గుర్తించి అక్కడి నుంచి ఎక్కడికో వెళ్లిపోయాడని పది బృందాలు నిందితుడు కోసం గాలిస్తున్నారని తెలిపారు.

# నారాయణ కుటుంబానికి అండగా నిలిచిన ఇర్షాద్ ఖాన్

- ఆరోగ్య సమస్యలతో మృతి చెందిన నారాయణకు నివాళి
- కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం
- ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా



**ఉప్పల్, జూలై 11 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని న్యూ ప్రశాంత్ నగర్‌కు చెందిన స్థానికుడు నారాయణ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న వెంటనే ఆయన అర్ధరాత్రి నారాయణ నివాసానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. నారాయణ కుమారులు సాయి, బాలరాజ్‌లను ఓదారుస్తూ ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు.నారాయణ సతీమణి చిట్టమ్మను పరామర్శించిన ఇర్షాద్ ఖాన్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎలాంటి అవసరం వచ్చినా తనను నిర్భయంగా సంప్రదించాలని సూచించారు.అంత్యక్రియలు, ఇతర అత్యవసర ఖర్చుల కోసం తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.నారాయణ మృతికి స్థానిక ప్రజలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఇర్షాద్ ఖాన్

- ప్రశాంత్ నగర్‌లో వనమహోత్సవ వారోత్సవాల ముగింపు
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- పాఠశాల యాజమాన్యాన్ని అభినందించిన ఇర్షాద్ ఖాన్



**ఉప్పల్, జూలై 11 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో ఉన్న సెయింట్ మార్ట్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు ప్రాణవాయువును అందించే అమూల్యమైన సంపద అని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి పచ్చదనం పెంపొందించే నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చని తెలంగాణ లక్ష్యంతో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఇర్షాద్ ఖాన్ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు సహకరించి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని మొక్కలు నాటారు. వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన సెయింట్ మార్ట్స్ హై స్కూల్ యాజమాన్యాన్ని ఇర్షాద్ ఖాన్ అభినందించారు.

# జిల్లాలో స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఆన్ వీల్ కార్యక్రమం ప్రారంభం

**జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్**



**భూపాలపల్లి మీడియా టుడే జూలై 11 :** వైస్ చైర్మన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి జిల్లాకు వచ్చిన నిష్ణాతులైన అథ్లెటిక్స్,బాస్కెట్ బాల్, క్రికెట్ కోచ్ లు తమ పరిజ్ఞానాన్ని జిల్లాలోని పిడి, పీఈటీలు, క్రీడా సంఘాల సభ్యులు, క్రీడాకారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ వో రఘు మాట్లాడుతూ పి డి,పి టి లు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలలో ఉన్న మెలకువలను మరియు ఫిజియోథెరపీ చికిత్సల పై అవగాహన పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పిడి,పిటిలు క్రీడాకారులు విద్యార్థులు కార్యాలయ సిబ్బంది శివసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్‌టీజర్లకు మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్

- తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన
- మరోసారి తప్పు చేస్తే కఠిన చర్యలు



**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలను, విద్యార్థినులను వేధించడం, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన కొంతమంది ఆకతాయిలను మహిళా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి తల్లిదండ్రులను కూడా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వారి సమక్షంలో అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతంగా మెలగాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కృష్ణంరాజు మాట్లాడుతూ మహిళలు, బాలికలు, విద్యార్థినులను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం, ఈవ్‌టీజింగ్ వంటి చర్యలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల బాధితులకు తీవ్ర ఇబ్బందులు కలగడంతో పాటు నిందితుల భవిష్యత్తుపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, సత్సంప్రదాయాలు, మహిళల పట్ల గౌరవ భావం పెంపొందేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. యువకులు మహిళల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మహిళల భద్రతకు జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మహిళలు లేదా బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే మహిళా పోలీస్ స్టేషన్, షీ టీం నెంబర్ 8712659365 లేదా డయల్--112కు సమాచారం అందించాలని సూచించారు.

మీడియా టుడే

ఆదివారం, జూలై 12, 2026

## మంచినీటి సౌకర్యం చేసినందుకు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు

**భూపాలపల్లి /గణపురం వీడియో టుడే జూలై 11**



గణపురం మండల కేంద్రంలో శనివారం అంగడి బజార్ ఎస్సీ కాలనీలో సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం మంచినీటి బోరు వేయించడం జరిగింది ఈ ఈరోజు మోటార్ బిగించగా కాలనీవాసులు సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మార్కెటింగ్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ మామిండ్ల మల్లికార్జున్ గుజ్జ గంగాధర్ జున్ను తల రవీందర్ రెడ్డి గుర్రం తిరుపతి ఆపోజిల రవీందర్ రెడ్డి అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు రాజేందర్ మల్యాల రవి గడ్డం సంతోష్ తిక్క హరీష్ మడికొండ రాహుల్ ఆకుల రాజు మల్యాల వనమ్మ తదితరులు పాల్గొన్నారు

## మణికంఠ షాపు వద్ద సిసి రోడ్డు ర్యాంపు నిర్మాణం



**మీడియా టుడే, జూలై11/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో మణికంఠ షాపు వద్ద మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్ ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు ర్యాంపు నిర్మాణం జరిగింది. నిర్మాణం చేసినందుకు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్ కి ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ గుత్తా శమంతక రెడ్డి మరియు వార్డు మెంబర్లు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-జూలై 11:**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో శనివారం నవ చైతన్య యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా బొడ్డుపెల్లి జగన్, ఉపాధ్యక్షులుగా పిట్టల శ్రీనివాస్, కోశాధికారిగా గుండోజీ గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఊరు అభివృద్ధికి కృషి చేస్తాననిఅన్నారు.

## కోతుల బెడదకు వినూత్న పరిష్కారం



**రాయికల్-మీడియా టుడే-జూలై 11:**

రాయికల్ మండలం భూపతిపూర్ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో కోతుల బెడదతో భక్తులు, ఆలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఆలయ నిర్వాహకులు పెద్దపులి వేషధారణతో కోతులను భయపెట్టే ప్రయత్నం చేసారు. పెద్దపులి పుర్రెను ఆలూరు గ్రామానికి చెందిన లాల్బావులు పెద్ద రాజన్న ఆలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం.

**బయ్యారం,,జులై 11.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇతర ప్రజాప్రతినిధుల ద్వారా నిధులు తీసుకురావాలనుకున్నప్పుడు స్థానిక సర్పంచులకు తీర్మానాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేశారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వివక్షకు తావులేదని స్పష్టం చేశారు.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి గ్రామ ప్రజలు తరపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్లమూడి సురేష్, వార్డు సభ్యులు చల్లా సురేష్,బుర్ర దుర్గారావు,బానోతు రాజు,మొండితోక యాకుబ్,మహేష్,వెంకట్రావు, పెనుగొండ పుల్లయ్య,వెంకటేశ్వర్లు,చల్ల కృష్ణ,మహేష్,నరేష్,చల్లా రవి, వీరబాబు,కార్తీక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల13 న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి - డాక్టర్ చల్ల మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 11**

: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కు ఏర్పాట్లు పూర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ ఈనెల 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారమధుసూదన్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగానిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా1నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించిన ట్రైనింగ్ లను పిహెచ్సి లలో పూర్తి చేశామని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు కళాశాలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నామని జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు 70,773 మంది ఉండగా వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడా మాత్రలను పంపిణీచేశామనిపేర్కొన్నారు.ఉదయం స్కూల్లో ప్రార్థన చేసిన తర్వాత పిల్లలకు చేతులు పరిశుభ్రత, ఆల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు.ఈనెల 13వ తేదీ మాత్రలు వేసుకొని పిల్లలకు తేదీ 20-7-2026 నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని ,వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, పాఠశాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆల్ బెండజోల్ మాత్ర కడుపులో పెరిగే నులిపురుగులను, నిర్మూలిస్తుందని పిల్లల్లో మంచి ఎదుగుదలతో పాటు చురుగ్గా మానసిక శారీరక ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని నిపుణులైన పిల్లల వైద్యుల సేవలు అందుబాటులోఉంచుతున్నామన్నారు, గోర్లు శుభ్రంగాను చిన్నవిగా ఉండాలని, శుభ్రమైన నీటిని త్రాగాలని ,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని భోజనం చేసేముందు మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని బహిరంగ మలవిసర్జనచే యరాదన్నారు ,మరుగుదొడ్డినిఉపయోగించాలని పాదరక్షలు ధరించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కడుపులో నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధి సరిగా ఉండకపోవడం ఆకలి లేకపోవడం కడుపునొప్పి వికారం వాంతులు విరేచనాలు బలహీనత బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు ఉంటాయని నులిపురుగుల నిర్మూలన వల్ల చదువులు ఆటపాటల్లో చురుగ్గా ఉండడం మెరుగైన రక్తహీనత మెరుగైన పోషకాహార స్థితి పాఠశాలలో మెరుగైన హాజరు మొదలైన అనేక ప్రయోజనాలు ఉన్నందున ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ,ఒకేషనల్ కళాశాలల సెంటర్లు, అనాధ ఆశ్రమాలు, అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల ఉండే పిల్లల కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని మీ పిల్లలకు నులిపురుగుల నుండి



రక్షించాలని 13వ తేదీ నాడు ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకొని పిల్లల కోసం 20వ తేదీ నాడు మాప్ కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా అధికారులు మీడియా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు తల్లిదండ్రులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారుజయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 423 ప్రైవేట్ పాఠశాలలు 69 జూనియర్ కాలేజెస్ 32 అంగన్వాడి సెంటర్స్ 64 ఉన్నాయి వీటన్నిటిలో జూలై 13న ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందిఆల్బెండజోల్ టాబ్లెట్ 400ఎంజి కలిగి ఉంటుంది 1-2 సంవత్సరముల పిల్లలకు హాఫ్ టాబ్లెట్ క్రష్ చేసి ఇవ్వాలి2-3 సంవత్సరంలో పిల్లలకు ఫుల్ టాబ్లెట్ క్రష్ చేసి ఇవ్వాలి4-19 పిల్లలకు ఫుల్ టాబ్లెట్ నోట్లో వేసి చప్ప రించమని చెప్పాలి అని తెలియజేసారు.

# చుంచుపల్లి హౌసింగ్ బోర్డులో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సర్వం సిద్ధం

**రేపు మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఆవిష్కరణ**

**భారీగా తరలిరావాలని ప్రజలకు విగ్రహ స్థాపన కమిటీ పిలుపు**



**చుంచుపల్లి, జూలై 11:**

వినోద్ మీడియా టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం నందా తండా గ్రామపంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 12వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమలు, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు హౌసింగ్ బోర్డు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ ప్రకటించింది.శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేయడం, రాజ్యాంగ విలువలను ప్రజల్లో మరింత బలోపేతం చేయడం, సామాజిక సమానత్వంపై చైతన్యం కల్పించడమే ఈ విగ్రహ స్థాపన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సహకారంతో నిర్మించిన ఈ విగ్రహం సామాజిక న్యాయం, స్వాభిమానం, విద్య, సమాన హక్కులకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పటేల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం నిర్వహించే బహిరంగ సభలో డాక్టర్ అంబేద్కర్ సేవలు, భారత రాజ్యాంగ విశిష్టత, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రముఖులు ప్రసంగించనున్నారు.

# మేము సైతం... మహ్మామ్మ రిని తరిమి కొడతాం

**గంజాయి నిర్మూలనకై కృషి చేస్తాం.**

**వాల్ ఆఫ్ ప్రామిస్ ఫ్రేమ్‌లో సంతకాలు చేసిన జర్నలి స్టులు, ప్రజాప్రతి నిధులు, యువకులు,**

**పార్వతమ్మగూడెంలో "మన ఊరు- మన బాధ్యత"ను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ . శబరీష్, (ఐపీఎస్)పిలుపు.**

**నెల్లికుదురు, జులై 11,**

:మేము సైతం,గంజాయి, గుటుక మాదక ద్రావ్యాలను తరిమి కొడతామని జర్నలిస్ట్ లు, ప్రజాప్రతినిధులు "వాల్ ఆఫ్ ప్రామిస్ ప్రేమ్"లో సంతకాలు చేశారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామం లో నిర్వహించిన "మన ఊరు -మన బాధ్యత" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పాల్గొని మాట్లాడు తూ,గ్రామాన్ని గంజాయి రహితంగా, నేర రహితంగా, సురక్షితంగా తీర్చిది ద్దేందుకు గ్రామ ప్రజల భాగస్వామ్యం కావాల నిపిలుపు నిచ్చారు.తొలుతగా గ్రామస్థులకు వీడి యో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తూ,గంజా యి,ఇతర మాద కద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని వివరిం చారు. గంజాయి రహిత గ్రామ నిర్మాణంలో ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించా లని, రోడ్డు భద్రతా నిబంధ నలు పాటించాలని సూచించారు. గ్రామ భద్రతలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, నేరాల నియంత్రణ,నేరస్థు ల గుర్తింపు, ప్రజల భద్రత లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్.శబరీష్, ఐపీఎస్ గ్రామస్థులకు మీడియా మిత్రులకు హెల్మె ట్లను పంపిణీ చేశారు. హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడుకో వచ్చుని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన "వాల్ అఫ్ ప్రామి స్" (గంజాయి రహిత గ్రామ నిర్మాణానికి ప్రతిజ్ఞ గోడ ) వద్ద గ్రామ సర్పంచ్,ఎదల పూలమ్మ,పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరిస్తామని, గ్రామ భద్రతకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రతిజ్ఞ పత్రంపై సంతకాలు చేశారు.గ్రామ సర్పంచ్, పాలకవర్గం, యువత, గ్రామ ప్రజలు కలిసి "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుండటం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. పార్వతమ్మ గూడెం గ్రామాన్ని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఆదర్శనంగా తీసుకొని ముందుకు వెళ్ళాన్ని కోరారు.పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజా భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలకు ప్రజలు నిరంతరం సహకరించాలని కోరారు.గంజాయి నిర్మూ



లనలో ప్రజల భాగస్వా మ్యం ఎంతో అవసరమని పేర్కొంటూ, గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ.5,000 వరకు నగదు బహుమతి అందజేయబడుతుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొంటూ, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా 87126 56999 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డి ఎస్పీ తిరుపతి రావు, స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు ఎదల యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మీడియా ప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

**రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం**

**మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి**

**మహబూబాబాద్, జులై 11**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలిమాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు.ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103